

నిష్పక్షపాత వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

వసంతాల అక్షర ప్రయాణం

# నేటిధాత్రి®

తెలుగు వార్తా పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 28-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 184 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888







## కన్నం చిన్నది..దోపిడీ పెద్దది? ఎపిసోడ్-3

# అమ్ముకొని దొంగలయ్యారు..

# “డిడి”లిచ్చి దొరలవుదామనుకున్నారు!!

# అందరిని అరెస్ట్ చేసినప్పుడే లెక్క పక్క!

- మహా మాయగాళ్లు మన మిలర్లు!
- ప్రభుత్వం కళ్ళు గప్పి మోసం చేయాలనుకున్నారు!
- ”నేటిధాత్రి” నిఘా నేత్రానికి దొరికిపోయారు!
- బోనస్ సొమ్మును లెక్కలోకి రాకుండా చేయాలనుకున్నారు!
- ఇరవై రూపాయలతో గట్టెక్కి గెలిచామనుకున్నారు!
- ”కమిషనర్” నే మాయ చేసి “జీవో” తెప్పించుకున్నారు!
- ఇక తప్పించుకున్నట్లే అని సంబర పడిపోయారు!
- సన్న వడ్లు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు.
- కోట్లు కూడ బెట్టుకొని కులుకుదామనుకున్నారు!
- బోనస్ లెక్క దాచి దొడ్డు బియ్యం పెడతామని మాయ మాటలు చెప్పారు!
- రైతులకు “రేవంత్” సర్కార్ ఇచ్చిన బోనస్ ఎక్కడ అని “నేటిధాత్రి” వెలుగులోకి తేవడంతో గుడ్లు తేలేశారు!
- ఆగ మేఘాల మీద “డిడి” లు ఇచ్చి చేతులు దులుపుందామనుకున్నారు!
- ”నేటిధాత్రి” రాసిన కథనం..”కన్నం చిన్నది.. దోపిడీ పెద్దది” ఎపిసోడ్-1 తో దొరికి పోయారు.
- అయినా మోసానికే తెగబడదామని చూశారు.
- ”డిడి” లు ఇచ్చి దొడ్డు బియ్యం పెడితే గండం తప్పినట్లే అనుకున్నారు!
- ”డిడి” తీసి దొడ్డు బియ్యం పెట్టిన వారు దొరికి పోయారు!
- ”డిడి” లు ఇచ్చి బియ్యం పెట్టని వాళ్ళు తప్పించు కుంటున్నారు!
- ”డిడి” లు తీశారంటేనే దొంగలమని ఒప్పుకున్నట్లు లెక్క!
- అరెస్టుల భయం తో బడా మిలర్లు దేశం దాటి పోవాలని చూస్తున్నారు!
- పాస్ పోర్ట్ లు స్వాధీనం చేసుకుంటే కట కటాల్లోకి వెళ్తారు!

**హైదరాబాద్, నేటిధాత్రి:**

నిన్నటి దాకా నీతిమంతులమన్నారు. నిజాయితీకి మారు పేరు అన్నారు. మేం లేకపోతే తెలంగాణ అన్నమే తినదన్నంత పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. మమ్మల్ని దొంగలంటూ ఊరుకునేది లేదన్నారు. ఒకదశలో ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేశారు. ప్రభుత్వం ఒత్తిడి చేస్తే మిల్లులు మూసేసుకుంటామన్నారు. మిల్లుల మీద ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తే తమ ప్రతాపం చూపుతామన్నారు. ఆఖరుకు వాళ్లకు వాళ్లే దొంగలమని తేల్చుకున్నారు. దొరికిపోయి డిడిలు తీసే దాకా వచ్చారు. కొంత మంది అటు డిడిలు తీశారు. బియ్యం పెట్టారు. కేసుల పాలయ్యారు. అరెస్టులయ్యారు. ఇంకా చాలా మంది మిగిలివున్నారు. బడా బడా మిల్లర్లే అసలు దొంగలుగా మిగిలిపోయారు. అరెస్టులవుతామన్న భయంతో పారిపోయే ప్రయత్నం చేస్తున్నారు. దేశం దాటి వెళ్లేందుకు కొంత మంది సిద్దపడుతున్నారు. అరెస్టులు కాకుండా ముందుస్తు బెయిళ్ల కోసం లాయర్ల చుట్టూ తిరుగుతున్నారు. ఇదంతా ఎవరికి కోసం అనుకుంటు న్నారా? మన తెలంగాణలో అక్రమ సంపాదనకు అలవాటు పడిన మహా మాయగాళ్లు మన మిల్లర్లు. తెలంగాణలో పండుతున్న వరిధాన్యం అప్పనంగా మింగేందుకు అలవాటు పడ్డారు. గత పదేళ్లుగా మింగుతూనే వున్నారు. లెక్కా పత్రం లేకుండా ధాన్యం అమ్ముకొని సొమ్ముచేసుకుం టున్నారు. అధికారులు హడావుడి చేసినప్పుడు అంతో ఇంతో ప్రభుత్వానికి బియ్యం పెడుతున్నారు. పావలా ధాన్యం పెట్ట, ముప్పావుల ధాన్యం అమ్ముకోవడం అలవాటు చేసుకున్నారు. నాయకులకు దగ్గరగా వుండడం నేర్చుకున్నారు. పాలకులను ప్రసన్నం చేసుకుంటూ కాలం గడుపుతూ వచ్చారు. మొత్తానికి పదేళ్లు పబ్బం గడుపుకున్నారు. ఇప్పుడు పీకల మీద వరకు వచ్చే సరికి ఆగమాగమౌతున్నారు. తప్పించుకునేందుకు అనేక దారులు వెతుక్కున్నారు. కాని కుదరదలేదు. నేటిధాత్రి లాంటి పత్రికలు నిఘా నేత్రాన్ని మోసం చేయలేకపోయారు. తప్పించుకోలేక సతమతమౌ తున్నారు. మిల్లర్ల కథలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ నేటిధాత్రి గత పది సంవత్సరాలుగా వారి దోపిడీని గురించి ప్రస్తావిస్తూనే వస్తోంది. అయినా గత ప్రభుత్వంలో పట్టించుకునే నాథుడు లేకపోయారు. కాని ప్రజా ప్రభుత్వం నేటిధాత్రి కథనాలకు కదిలింది. మిల్లర్ల తీగ లాగింది. మిల్లర్ల డొంక కదిలింది. తాజాగా మిల్లర్లు చేసిన అన్యాయం కూడా బైట పడింది. తెలంగాణలో ఇప్పటి వరకు గత ప్రభుత్వాలు రేషన్ ద్వారా ప్రజలకు దొడ్డు బియ్యం ఇస్తూ వస్తున్నారు. రేవంత్ సర్కారు ఎన్నికల్లో ప్రజలకు సన్న బియ్యం ఇస్తామని వాగ్ధానం చేసింది. ఆ హామీ నిలబెట్టు కోవడం కోసం ప్రజలకు సన్న బియ్యం సరఫరా కోసం నిర్ణయం తీసుకున్నది. గత ఏడాది నుంచి ప్రజలకు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం సరఫరా చేస్తూ వస్తోంది. తాజాగా ఎల్‌నినో ప్రభావం విపరీతంగా పెరిగే ప్రమాదముందన్న సంగతి తేలిపోయింది. ప్రమాద ఘంటికలు మోగే సమయం ఆసన్నమైంది. అదే సమయంలో ప్రజలకు అమలు చేస్తున్న సన్న బియ్యం ఆగకుండా చర్యలు చేపట్టాల్సిన తరుణం ఎదురు కానున్నది. అయితే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐకి బియ్యం అందజేయాల్సిన అవసరం వుంది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లకు ఆదేశాలు జారీ చేసింది. మిల్లర్ల వద్ద మిగిలిపోయిన సన్న బియ్యం ఎఫ్‌సికి పెట్టేందుకు రంగం సిద్దం చేసుకున్నది. ఇదే సమయంలో భ్రుత్వాన్ని మోసం చేసేందుకు మిల్లర్లు ఓ ఎత్తుగడ వేశారు. తమ తప్పును బైట పడుకుండా చేసుకుందుకు ప్రభుత్వాన్ని మరోసారి మోసం చేసేందుకు మిల్లర్లు సిద్దమయ్యారు. ఈ సంగతిని నేటిధాత్రి పసిగట్టింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులను సన్న బియ్యం వైపు మళ్లిం చేందుకు, సన్న బియ్యం పండించే రైతులకు మద్దతు ధరతోపాటు అదనంగా క్వింటాలు వరి ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది. సిఎం. రేవంత్‌రెడ్డి ప్రకటనతో గత సీజన్‌లో రైతులు పెద్దఎత్తున సన్న వరి దాన్యం పండించారు. బోనస్ కోసం అదనంగా రేవంత్ సర్కారు వందల కోట్లు ఖర్చు చేసింది. తెలంగాణలో పేరుకుపోయిన వరి ధాన్యాన్ని అదనంగా కొనేందుకు రేవంత్ సర్కారు కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి అనుమతులు సాధించింది. మిల్లర్ల వద్ద వున్న బియ్యం కేంద్రానికి అప్పగించేందుకు ప్రభుత్వం సిద్దపడింది. అయితే అప్పటికే సన్న ధాన్యం అమ్ముకోని సొమ్ము చేసుకున్న మిల్లర్ల గొంతులో పచ్చి వెలక్కాయ పడింది. కేంద్ర ప్రభుత రంగ సంస్ధకు దొడ్డు బియ్యం పెట్టేలా ప్రభుత్వాన్ని మిల్లర్లు చాక చక్యంగా ఒప్పించారు. ఇందులో వున్న లోగుట్టును అర్ధం చేసు కోలేని రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్ల మోసాన్ని గ్రహించ లేకపోయింది. కేంద్రం ప్రకటించే మద్దతు ధరకు సమానమైన దొడ్డు బియ్యం పెట్టేందుకు రేవంత్ సర్కారును మిల్లర్లు ఒప్పించారు. రైతులను వడ్లు సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతోపాటు, ఇచ్చిన బోనస్‌ను లెక్కలోకి రాకుండా మాయ చేసే ప్రయత్నం మిల్లర్లు చేశారు. ప్రభుత్వానికి తమ వద్ద వున్న దొడ్డు ధాన్యాన్ని అప్పగించి, మేలు రకం బియ్యం స్ధానంలో కామన్ దొడ్డు బియ్యం అందించడంతోపాటు, కిలో మేలు రకం ధాన్యం ధరను చెల్లిస్తామని రేవంత్ సర్కారును ఒప్పించారు. అలా అటు క్వింటాలకు అదనంగా చెల్లించాల్సిన ఇరవై రూపాయల చొప్పున మిల్లర్లు మింగిన బియ్యానికి సరపడి డీడీలు చెల్లిస్తామని చెప్పి ఒప్పించారు. కొంత మంది దొడ్డు బియ్యం అంది ంచారు. డిడీలు కూడా అప్పగించారు. బాకాయి మిల్లర్లంతా దాదాపు అందరూ డిడీలు ప్రభుత్వానికి అందించారు. కొంత మంది మాత్రమే బియ్యం ఇచ్చారు. మిగతా వాళ్లు బియ్యం సర్కారుకు అందించలేదు. ఇంతలో కన్నం చిన్నది. దోపిడీ పెద్దది అనే కథనాన్ని రాసి నేటిధాత్రి సంచలనం సృష్టించింది. బోనస్ ఎక్కడికి పోయిందనే సంగతిని గుర్తు చేసింది. అంతే మిల్లర్లు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. దొడ్డు బియ్యం అప్పగించి, అదనంగా ఇరవై రూపాయల చొప్పున డిడీలు చెల్లిస్తే సరిపోతుంది. లెక్కకు లెక్క. చెల్లుకు చెల్లు అని ఇక ఊపిరి పీల్చుకోవచ్చు అని మిల్లర్లు అనుకున్నారు. ప్రభుత్వంలో కదిలిక వచ్చింది. ప్రభుత్వాన్ని మోసం చేయడం అంటే ఎంత పెద్ద నేం`మో మిల్లర్లు మర్చిపోయారు. పైగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు ఎంత కఠి నంగా వుంటాయో కూడా మిల్లర్లు తెలుసుకోలేకపోయారు. ఇప్పుడు ఉచ్చులో చిక్కుకున్నారు. మిల్లర్లు చేసిన మోసాన్ని వెలుగులోకి తెచ్చిన నేటిధాత్రి కథనంతో రేవంత్ సర్కారు మిల్లర్లు మింగిన సన్న బియ్యమే ప్రభుత్వానికి అందించాలని ఆదేశాలు జారీ చేసింది. సన్న బియ్యం చెల్లించని మిల్లర్ల భరతం పడతామని హెచ్చరించింది. సివిల్ సప్లై అదికారులతోపాటు సిఐడిని రంగంలోకి దింపింది. అక్రమంగా బియ్యం మింగిన మిల్లర్ల అరెస్టులు మొదలు పెట్టింది. తెలంగాణలోని అన్ని జిల్లాల మిల్లుల మీద దాడి చేస్తే కొన్ని వేల కోట్ల రూపాయలు వసూలౌతాయి. అందుకే డిడిలు తీసి తప్పించుకుందా మనుకున్న మిల్లర్ల అరెస్టులు మొదలయ్యాయి. అయితే డిడీలు అందించి, దొడ్డు బియ్యం పెట్టిన మిల్లర్లను అరెస్టులు చేస్తున్నారు. అయితే అరెస్టులు తప్పించుకునేందుకు ఇప్పటికే కొంత మంది మిల్లర్లు కోర్టులను ఆశ్రయించి ముందస్తు బెయిల్లు తెచ్చుకున్నారు. డిడిలు తీసి, బియ్యం పెట్టని మిల్లర్ల అరెస్టుల కోసం సిఐడి అధికారులు సిద్ధమౌతున్నారు. దాంతో బకాయిలు వున్న మిగతా బడా మిల్లర్లు ముందస్తు బెయిల్ల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అరెస్టులు తప్పించుకోవడానికి దేశం దాటి పోయేందుకు కూడా చాల మంది సిద్దమౌతున్నారు. అలాంటి మిల్లర్ల నుంచి ప్రభుత్వం పాస్‌పోర్టులు స్వాదీనం చేసుకుంటే మిల్లర్లు తప్పించుకొని వెళ్లేందుకు వీలు లేకుండా వుంటుంది. మిల్లర్లు మింగిందంతా కక్కిస్తే ఎంతటి కరువు పరిస్థితులు వచ్చినా సరే సన్న బియ్యం ఆగకుండా అమలు జరుగుతుంది. రేవంత్ సర్కారు ఇచ్చిన మాట తప్పకుండా పథకం అమలు చేసే వీలౌతుంది. మిల్లర్లు చేసిన అవినీతి సొమ్మును వసూలు చేసినట్లౌతుంది. నేరం చేసిన వాళ్లను జైలు పాలు చేసినట్లౌవుతుంది. భవిష్యత్తులో ఏ మిల్లర్ ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు ధైర్యం చేయకుండా వుంటుంది!!



నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
2004-2026

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



బుధవారం 28-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 184 రూ॥ 6.00








నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

వసంతాల ఆక్షరోద్యమం 2004-2026





బుధవారం 28-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 184 రూ॥ 6.00













# భద్రత..నైపుణ్యం..పెట్టుబడి : 'ఫోర్త్ సిటీ'

# విజయ సూత్రం!









చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- పెట్టుబడులకు భరోసాగా నూతన పోలీస్ కమిషనరేట్ ప్రారంభం
- ఏఐ సిటీ, ఫార్మా హబ్‌ల రక్షణ కోసం రంగంలోకి సాంకేతిక పోలీసింగ్
- పరిశ్రమల రాకకు ముందే రక్షణ కవచంగా నిలిచిన ప్రత్యేక కమిషనరేట్
- స్కిల్స్ వర్సిటీ పనుల పరిశీలన.. 'నియుమ్' క్యాంపస్‌కు శంకుస్థాపన
- డిసెంబరు గ్లోబల్ సమిట్‌కు షోకేస్‌గా మారబోతున్న భవిష్యత్ నగరం
- విద్య, ఆధునిక పాలనల మేళవింపుతో తెలంగాణ2 సరికొత్త వికాసం.
- గ్లోబల్ సమిట్‌కు సర్వం సిద్ధం
- అక్టోబర్ 29న ఢిల్లీలో సీఎం కర్టెన్ రైజర్ ఈవెంట్
- పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా మానవ వనరులను తీర్చిదిద్దే వ్యూహం

హైదరాబాద్, నేటిధాత్రి:

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు (అక్టోబర్ 19, 2026) రంగారెడ్డి జిల్లాలోని 'భారత్ ఫ్యూచర్ సిటీ' పరిధిలో సుడిగాలి పర్యటన చేసారు. రాబోయే కాలంలో హైదరాబాద్ నగరానికి ప్రధాన వృద్ధి కారిడార్‌గా మారబోతున్న ఈ ప్రాంతంలో పారిశ్రామిక, విద్యా, మరియు పరిపాలనా వ్యవస్థల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిష్టాత్మక చర్యలకు ఈ పర్యటన వేదికగా నిలిచింది. ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటైన 'ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్' కార్యాలయ భవన ప్రారంభోత్సవం. ఫ్యూచర్ సిటీ పరిధిలోని 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' సందర్శన, పురోగతిలో ఉన్న పనుల పరిశీలించారు. డిసెంబరు 7 నుండి 9 వరకు నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026' సన్నాహక ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. యాచారం మండలం కుర్మిద్ద గ్రామంలో 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్' (ఎన్‌ఐయూఎం) క్యాంపస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తర్వాత ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## పెట్టుబడులకు భరోసా: ప్రత్యేక పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు

హైదరాబాద్ నగరం ఇక నాలుగో నగరంతో గ్లోబల్ మ్యాప్‌పై మెరవబోతోంది. ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో రూపుదిద్దుకుంటున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం ప్రత్యేక పోలీస్ కమిషనరేట్‌ను అందుబాటులోకి తెచ్చింది. కేవలం పరిశ్రమల స్థాపనకే కాకుండా, ఇక్కడ రాబోయే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ', 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్' (ఎన్‌ఐయూఎం) క్యాంపస్‌ల భద్రతను కూడా దఅష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. డిసెంబరులో జరగబోయే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్‌కు ముందే ఈ కమిషనరేట్ ప్రారంభం కావడం గమనార్హం. ఇది రాబోయే రోజుల్లో రియల్ ఎస్టేట్ మరియు పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడుల వరద పారడానికి పునాది కానుంది. ఫ్యూచర్ సిటీ కేవలం రియల్ ఎస్టేట్ రంగానికే పరిమితం కాకుండా పారిశ్రామిక, వాణిజ్య హబ్‌గా శరవేగంగా విస్తరిస్తోంది. భారీ గ్లోబల్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాలంటే అంతర్జాతీయ స్థాయి శాంతిభద్రతలు అత్యవసరం. అందుకోసమే ప్రభుత్వం ఇక్కడ ప్రత్యేకంగా పోలీస్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేసింది. శాంతిభద్రతలను పటిష్టం చేయడం ద్వారా అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల్లో, పెట్టుబడిదారుల్లో భరోసా నింపే వ్యూహాత్మక ముందడుగుగా దీనిని విశ్లేషించవచ్చు. హైదరా బాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి (గతంలో రాచకొండ)ల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏర్పాటైన 4వ పోలీస్ కమిషనరేట్ ఇది. సైబరాబాద్ మరియు రాచకొండ పరిమితుల నుంచి కొ న్ని కీలక ప్రాంతాలను విభజించి దీనిని ఏర్పాటు చేశారు. సాధారణంగా నగరాలు విస్తరించి, జ నాభా పెరిగి, నేరాలు ఎక్కువయ్యాక పోలీస్ స్టేషన్ల విభజన జరుగుతుంది. కానీ ఫ్యూచర్ సిటీ విషయంలో ప్రభుత్వం "ప్లానింగ్ లీడ్స్ డెవలప్‌మెంట్" అనే ఆధునిక వ్యూహాన్ని అమలు చేస్తోంది. పరిశ్రమలు రాకముందే, జనాభా పెరగకముందే.. అంతర్జాతీయ స్థాయి భద్రతా ఎకోసిస్టమ్‌ను సిద్ధం చేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని 'ఇన్వెస్ట్‌మెంట్ రెడీ' హబ్‌గా మార్చారు. డిసెంబరు 7 నుండి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026' జరగబోతోంది. అక్టోబర్ 29న ఢిల్లీలో జరగబోయే కర్టెన్ రైజర్ ఈవెంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి గ్లోబల్ కంపెనీల సీఈఓలను కలవనున్నారు. మల్టీనేషనల్ కంపెనీలు (ఎంఎన్‌సీలు) పెట్టుబడులు పెట్టేటప్పుడు ప్రధానంగా చూసేది శాంతిభద్రతలు. ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటు ద్వారా అంతర్జాతీయ సంస్థలకు తెలంగాణలో సురక్షితమైన వ్యాపార వాతావరణం ఉ ంటుందనే బలమైన సందేశాన్ని పంపినట్లయింది. డిసెంబరు 7 నుండి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026' జరగబోతోంది. అక్టోబర్ 29న ఢిల్లీలో జరగబోయే కర్టెన్ రైజర్ ఈవెంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి గ్లోబల్ కంపెనీల సీఈఓలను కలవనున్నారు. మల్టీనేషనల్ కంపెనీలు (ఎంఎన్‌సీలు) పెట్టుబడులు పెట్టేటప్పుడు ప్రధానం గా చూసేది శాంతిభద్రతలు. ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటు ద్వారా అంతర్జాతీయ సంస్థలకు తెలంగాణలో సురక్షితమైన వ్యాపార వాతావరణం ఉంటుందనే బలమైన సందేశాన్ని పంపినట్లయింది.

ఈ సరికొత్త కమిషనరేట్ సుమారు 4,337 చదరపు కిలోమీటర్ల సువిశాల పరిధిని కలిగి ఉంది. పరిపాలనా సౌలభ్యం, త్వరితగతిన స్పందించే వీలుగా దీనిని 3 ప్రధాన లా అండ్ ఆర్డర్ డిసిపి జోన్లుగా, ప్రత్యేక ఏసిపి డివిజన్లుగా విభజించారు. వీటిల్లో మొదటిది మహేశ్వరం డీసీపీ జోన్. దీనిపరిధిలో మహేశ్వరం డివిజన్ వుంటుంది. దీనికింద మహేశ్వరం, కందుకూరు మరియు అబ్దుల్లాపూర్‌మెట్ పిఎస్ లుంటాయి. రెండవది ఇబ్రహీంపట్నం డివిజన్. దీని పరిధికిందికి ఇబ్రహీంపట్నం, మంచాల్, యాచారం రూరల్, మరియు మీరాఖాన్‌పేట్ (పూర్వపు గ్రీన్ ఫార్మా సిటీ పిఎస్)పిఎస్.లు వస్తాయి. ఇక మూడవది అమనగల్ డివిజన్ కింద, ఆమనగల్, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల పోలీస్ స్టేషన్లు వుంటాయి.

రెండవది చేవెళ్ల డీసీపీ జోన్. దీని పరిధిలో చేవెళ్ల, మొయినాబాద్ డివిజన్లు పనిచేస్తాయి. చేవెళ్ల డివిజన్ కింద చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్ పోలీస్ స్టేషన్లు, మొయినాబాద్ డివిజన్ కింద మొ యినాబాద్, అజీజ్ నగర్, మోకిల పోలీస్ స్టేషన్లు పనిచేస్తాయి.

మూడవది షాద్‌నగర్ డీసీపీ జోన్. దీని పరిధిలో షాద్‌నగర్, కొత్తూరు డివిజన్లుంటాయి. షాద్‌నగర్ డివిజన్ కింద షాద్ నగర్, కొందుర్గ్, చౌదరి గూడ పిఎస్లు, కొత్తూరు డివిజన్ కింద కొత్తూరు, నందిగామ, కేశంపేట్, మరియు పెద్దాపూర్ (పూర్వపు శంషాబాద్ రూరల్) పోలీస్ స్టేషన్లు పనిచేస్తాయి.

## ప్రత్యేక విభాగాలు

మహిళల భద్రత కోసం చేవెళ్ల, మహేశ్వరం, షాద్ నగర్ లలో ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్లు, సైబర్ క్రైమ్ నివారణ విభాగం, ట్రాఫిక్ విభాగాలు మరియు క్రైమ్ కంట్రోల్ కోసం స్పెషల్ ఆపరేటింగ్ టీమ్‌లు (ఎస్‌ఓటీలు) విభాగాలు కూడా ఇక్కడ అదనపు బలంగా మారనున్నాయి.

## మెగాప్రాజెక్టుల భద్రతావసరాలు

ఫ్యూచర్ సిటీ పరిధిలో కేవలం సాధారణ నివాసాలు పెరగడం లేదు, ఇక్కడ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మెగా ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్ రాబోతోంది. ముఖ్యంగా ఏఐ సిటీ (కఅత్రిమ మేధస్సు నగరం), గ్రీన్ ఫార్మా సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి మెగా ప్రాజె క్టుల కారణంగా భద్రతా పరంగా సరికొత్త సవాళ్లు ఎదురుకానున్నాయి. వీటి కోసం సాంప్రదా య పోలీసు విధానాలకు భిన్నంగా 'నెక్ట్స్ జనరేషన్ పోలీసింగ్' అవసరమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాబోయే 'ఏఐ సిటీ' లో వందలాది అంతర్జాతీయ సాంకేతిక సంస్థలు తమ గ్లోబల్ డేటా సెంటర్లు, రీసెర్చ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నాయి. ఇక్కడ భౌతిక భద్రత కంటే డేటా చోరీని అరికట్టడం, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ (ఐపీ) ని కాపాడటం, మరియు అత్యంత అధునాతన సైబర్ దాడులను తిప్పికొట్టడం పోలీసు వ్యవస్థకు ప్రధాన సవాలుగా మారుతుంది. అందుకే ఫ్యూచర్ సిటీ పోలీసింగ్‌లో సైబర్ క్రైమ్ విభాగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. మెగా సిటీల మాదిరిగానే నేరాల నియంత్రణకు ఏఐ సిటీ లోని సాంకేతికతను పోలీసులు ఉపయోగించుకోనున్నారు. సీసీటీవీ నెట్‌వర్క్, ముఖ గుర్తింపు సాంకేతికత, మరియు ఏఐ ఆధారిత ప్రిడిక్టివ్ పోలీసింగ్ (నేరం జరగడానికి ముందే అప్రమత్తం చేసే విధానం) ద్వారా శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఫార్మా రంగం మరియు భారీ ఉత్పాదక పరిశ్రమలు ఉన్న చోట కార్మిక సంఘాల స మస్యలు, స్థానిక భూ వివాదాలు, లేదా అంతర్గత భద్రతా లోపాలు పెట్టుబడులపై ప్రభావం చూపుతాయి. వీటికి తోడు పబ్ కల్చర్, అంతర్జాతీయ ప్రయాణీకుల రాకపోకలు పెరిగే కొద్దీ యాంటీ నార్కోటిక్స్ (మాదకద్రవ్యాల నిరోధం) పై కూడా ప్రత్యేక నిఘా అవసరమవుతుంది.

"హైదరాబాద్ ఐటీ రంగానికి సైబరాబాద్ ఎలాగో.. రేపటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు ఇండస్ట్రియల్ విప్లవానికి ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ అలా మారబోతోంది. పరిశ్రమల స్థాపనకు ముందే చేవెళ్ల, మహేశ్వరం, షాద్ నగర్ లలో గట్టి భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయ డం ద్వారా తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ వేదికలపై తన 'లా అండ్ ఆర్డర్' నిబద్ధతను చాటుకుంటోంది. ఏఐ సిటీ, ఫార్మా హబ్‌ల భద్రత కోసం సాధారణ పోలీసులతో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రత్యేక విభాగాలు ఇక్కడ రంగంలోకి దిగుతున్నాయి. ఇది రాబోయే రోజుల్లో ఇన్వెస్టర్లకు అతిపెద్ద ల్యాండ్‌మార్క్ భరోసా కానుంది."

## గ్లోబల్ సమ్మిట్‌కు వేదికగా ఫ్యూచర్ సిటీ

"తెలంగాణను ప్రగతి పథంలో మరో మెట్టు ఎక్కించేందుకు వేదిక సిద్ధమవుతోంది. వచ్చే డిసెంబరులో జరగబోయే 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్-2026' కు సరికొత్తగా రూపుదిద్దుకుంటున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' ఆతిథ్యమివ్వనుంది. 2025 సదస్సు సాధించిన విజయాల (రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడుల అంగీకారాలు) స్ఫూర్తితో... ఈసారి మరింత దూకుడుగా గ్లోబల్ ఇ న్వెస్టర్లను ఆకర్షించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. కేవలం ఐటీ రంగానికే పరిమితం కాకుండా ఏరోస్పేస్, సెమీకండక్టర్లు, ఫార్మా వంటి 14 కీలక రంగాలపై ఈ సదస్సు దఅష్టి పెట్టనుంది. ఇప్పటికే టాటా (టీసీఎస్) సంస్థ రూ. 70 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను, అమెజాన్ రూ. ఒక లక్ష కోట్లతో డేటా సెంటర్‌ను ఇక్కడ నిర్మిస్తుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో డిసెంబరులో జరగబోయే గ్లోబల్ సమిట్ తెలంగాణ ఆర్థిక రంగానికి గేమ్ ఛేంజర్ కానుంది."

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్- 2026' సదస్సుకు 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రధాన వేదికగా నిలవబోతోంది. డిసెంబరు 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సు, కేవలం ఒక ఈవెంట్ మా త్రమే కాదు.. ప్రపంచ పారిశ్రామిక పటంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపే ఒక సరికొత్త వ్యూహాత్మక అడుగు. గతంలో ఇటువంటి అంతర్జాతీయ సదస్సులు హైదరాబాద్‌లోని హైటెక్స్ లేదా హెచ్‌ఐసీసీ కన్వెన్షన్ సెంటర్ల వంటి మూసి ఉన్న హాల్స్‌లో జరిగేవి. కానీ, ఈసారి ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న 30,000 ఎకరాల గ్రీన్‌ఫీల్డ్ నెట్-జీరో స్మార్ట్ సిటీ అయిన 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని వేదికగా ఎంచుకుంది. "మేము ఏం చేయబోతున్నామో.. క్షేత్రస్థాయిలో చూడండి" అని అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు నేరుగా చూపించడమే ప్రభుత్వ ప్రధాన వ్యూహం. సమిట్ నాటికే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' భవనాలు సిద్ధం కానుండటం గమనార్హం. ఈ గ్లోబల్ సమిట్‌లోనే సింగపూర్ ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రముఖ కన్సల్టెన్సీ 'సుర్బానా జురాంగ్' రూ పొందించిన ఫ్యూచర్ సిటీ సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా విడుదల చేయనున్నారు. రియల్ ఎస్టేట్ మరియు పారిశ్రామిక వర్గాలకు ఇది అత్యంత కీలకమైన పరిణామం. ఈ ప్లాన్ ఆధారంగానే ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ సిటీల భౌగోళిక సరిహద్దులు స్పష్టం కానున్నాయి.

సమ్మిట్‌ను విజయవంతం చేసేందుకు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో దేశవిదేశాల్లో భారీ రోడ్‌షోలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే బెంగళూరు, చెన్నైలలో విజయవంతంగా రోడ్‌షోలు పూర్తి కాగా... అక్టోబర్ 29న ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయం గా కర్టెన్-రైజర్ ఈవెంట్ నిర్వహించి అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, టెస్లా, ఫైజర్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థల సీఈఓలను ఆహ్వానించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రా న్ని మూడు ఆర్థిక మండలాలుగా (క్యూర్, ప్యూర్, రేర్) విభజించింది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపల ఉన్న ప్యూర్ (పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధిలోకి ఫ్యూచర్ సిటీ వస్తుంది. ఈ సమిట్ ద్వారా రాబోయే భారీ పెట్టుబడులు గ్రేటర్ హైదరాబాద్ శివార్లలోని యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) పరిధిలోని ప్రాంతాల రూపురేఖలను మార్చనున్నాయి.

## విద్య, పాలన మేళవింపు

"హైదరాబాద్ నగరాన్ని కేవలం ఐటీ కంపెనీల భవనాలతో నింపేయడం కాకుండా, మేధో సంపత్తికి మరియు నైపుణ్యాల శిక్షణకు కేంద్రంగా మార్చాలనే సుదీర్ఘ వ్యూహం 'ఫోర్త్ సిటీ'లో స్పష్టంగా కనిపిస్తోంది. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో ప్రాధాన్యత సంతరించుకున్న వి ద్యా సంస్థలు ఇందుకు ప్రతీకలు. నిరుద్యోగ నిర్మూలనకు ఆయుధంగా మారిన స్కిల్స్ యూనివ ర్సిటీ ఒకవైపు, రేపటి మెట్రో నగరాల అభివృద్ధికి రోడ్‌మ్యాప్ సిద్ధం చేసే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్‌ఐయూఎం) మరోవైపు ఒకే కారిడార్‌లో కొలువుదీరడం శుభపరిణామం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యను, నగరాల వఅద్ధికి తగ్గట్టుగా పాలనా నైపుణ్యాలను మేళవిస్తూ తెలంగాణ ప్రభుత్వం వేస్తున్న ఈ అడుగులు భవిష్యత్తులో దేశానికే రోల్ మోడల్‌గా నిలవనున్నాయి." సాధారణ యూనివర్సిటీలకు, ఫ్యూచర్ సిటీలో వస్తున్న విద్యా సంస్థలకు చాల తేడా ఉంది. ఇక్కడ పరిశ్రమలు ఏవైతే వస్తున్నాయో (ఉదాహరణకు ఏఐ సిటీ, ఏరో స్పేస్, గ్రీన్ ఫార్మా), వాటికి అవసరమైన నైపుణ్యాలు గల మానవ వనరులను తక్షణమే అం దించేలా 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' కోర్సులను డిజైన్ చేశారు. టాటా, మహీంద్రా వంటి గ్లోబల్ కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ వర్సిటీ.. డిగ్రీలు దాటి ఉ ద్యోగ నియామకాలేలక్ష్యంగా పనిచేస్తోంది. భారతదేశంలో పట్టణీకరణ వేగంగా పెరుగుతోంది. హైదరాబాద్ లాంటి మెగా సిటీలను, రేపటి ఫ్యూచర్ సిటీలను సమర్థవంతంగా పాలించాలంటే ఆధునిక అర్బన్ ప్లానర్లు, మేనేజర్లు కావాలి. యాచారంలో రాబోయే ఎన్‌ఐయూఎం క్యాంపస్ అంత ర్జాతీయ స్థాయి నగర పాలన, టౌన్ ప్లానింగ్, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ (సుస్థిరాభివఅద్ధి), మరియు స్మార్ట్ గవర్నెన్స్ అంశాలపై పరిశోధనలు, శిక్షణను అందిస్తుంది. విద్యార్థులు చదువుకుం టూనే పక్కనే ఉన్న ఫ్యూచర్ సిటీ గ్రీన్ స్మార్ట్ ప్లానింగ్‌ను లైవ్‌లో పరిశీలించే అద్భుత అవకాశం ఇక్కడ లభిస్తుంది. ఒకవైపు పారిశ్రామిక హబ్‌లు, మరోవైపు వాటికి రక్షణగా నిలిచే పోలీస్ కమిషనరేట్, ఇంకోవైపు యువతకు శిక్షణ ఇచ్చే స్కిల్స్ యూనివర్సిటీ, మరియు నగరాల భవిష్యత్తును తీర్చిదిద్దే నియుమ్ (ఎన్‌ఐయూఎం) క్యాంపస్.. వీటన్నింటినీ ఒకే భౌగోళిక పరిధిలోకి తేవడం ద్వారా ప్రభుత్వం ఒక బలమైన "ఇన్స్టిట్యూషనల్ ఎకోసిస్టమ్" ను నిర్మిస్తోంది. ఇది రాబోయే 20-30 ఏళ్ల పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థను, ఉపాధి రంగాలను శాసించనుంది.

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, సామాజిక, పరిపాలనా ముఖచిత్రాన్ని మార్చే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న వ్యూహాత్మక చర్యలకు నేటి పరిణామాలు ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించాయి. పైన చర్చించిన మూడు ప్రధానాంశాలను సమగ్రంగా పరిశీలిస్తే... శాంతిభద్రతలు, అంతర్జాతీయ పెట్టుబడులు, మరియు విద్యా-పాలనా వసతులు పరస్పరం ఎలా ముడిపడి ఉన్నాయో స్పష్టమవుతుంది."హైదరాబాద్‌కు సైబరాబాద్ ఎలాగో... రేపటి గ్లోబల్ మార్కెట్‌కు 'భారత్ ఫ్యూచర్ సిటీ' అలా నిలవబోతోందనే సంకేతాలు నేటి పరిణామాల ద్వారా స్పష్టంగా వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ఇబ్రహీంపట్నం వేదికగా నూతన పోలీస్ కమిషనరేట్‌ను అందుబాటులోకి తెచ్చి ఇన్వెస్టర్లలో భరోసా నింపడం, మరోవైపు గ్లోబల్ సమిట్ ద్వారా అంతర్జాతీయ దిగ్గజాలను ఆకర్షించడం, వీటన్నింటికీ తోడు స్కిల్స్ యూనివర్సిటీ, నియుమ్ (ఎన్‌ఐయూఎం) సంస్థలతో మానవ వనరులను సిద్ధం చేయడం... ఒకదానికొకటి గొలుసుకట్టుగా అనుసంధానించబడిన వ్యూహాత్మక అడుగులు. గతంలో పాలన అంటే కేవలం మౌలిక వసతుల కల్పనకే పరిమితమయ్యేది. కానీ ప్రస్తుత వికేంద్రీకరణ మరియు నగర శివార్ల ఆర్థిక వృద్ధి నమూనా... విద్య, భద్రత, ఉపాధిని ఒ కే తాటిపైకి తెస్తోంది. రాబోయే గ్లోబల్ సమిట్ నాటికి ఈ 'ఫోర్త్ సిటీ' మరింత స్పష్టమైన రూ పం దాల్చనుంది. ఈ అంతర్జాతీయ ప్రణాళికలు సకాలంలో ఆచరణ రూపం దాల్చితే... రాబో యే రెండు దశాబ్దాల పాటు భారతదేశ పట్టణీకరణ మరియు పారిశ్రామిక వృద్ధి రేటులో తెలంగాణ అగ్రగామిగా నిలవడం ఖాయం."

# ఏడోసారి అయ్యప్ప దీక్షతో పాదయాత్ర ప్రారంభం.

**▸▸రామకృష్ణాపూర్ నుంచి శబరిమలైకు మాలధారణతో బయలుదేరిన రమేష్ కన్నా...**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** అయ్యప్ప స్వామిపై అపారమైన భక్తి, అచంచలమైన విశ్వాసంతో రామకృష్ణాపూర్‌కు చెందిన చంద్రగిరి రమేష్ కన్నా స్వామి మరోసారి శబరిమలై మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. గతంలో ఆరు పర్యాయాలు రామకృష్ణాపూర్‌లోని కోదండ రామాలయంలో, గణపతి దేవాలయంలో మాలధారణ చేసుకొని, రామకృష్ణాపూర్ నుంచి శబరిమలై వరకు మహా పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసిన ఆయన, ఈసారి ఏడో పర్యాయం తన ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ప్రారంభించారు. మంగళవారం స్థానిక కోదండ రామాలయంలో అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన రమేష్ కన్నా స్వామి ఆలయం నుంచి శబరిమలైకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భక్తిశ్రద్ధలతో సాగనంపారు. అయ్యప్ప స్వామిపై అచంచలమైన భక్తి, దీక్ష పట్ల నిబద్ధత, ఆధ్యాత్మిక సాధన పట్ల అంకితభావం రమేష్ కన్నా స్వామిలోని ప్రత్యేకతలుగా నిలుస్తున్నాయి. వరుసగా తన భక్తి ప్రయాణాన్ని కొనసాగిస్తూ, కఠినమైన మహా పాదయాత్రకు సిద్ధమవడం భక్తులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఈ మహా పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా సాగాలని, మణికంఠుని దివ్య ఆశీస్సులతో రమేష్ కన్నా స్వామి క్షేమంగా శబరిమలై చేరుకొని స్వామివారిని దర్శించుకోవాలని అయ్యప్ప స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రమేష్, లంక రామస్వామి, నటరాజ్, బండ అమర్నాథ్ రెడ్డి, పెద్దపల్లి ఉప్పలయ్య, కనుకుంట్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు పిల్లి మణి కుమార్, శరత్ అయ్యగారు, గాండ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లంచంకేసులో పంచా యతీ కార్యదర్శికి రెండేళ్ల జైలు శిక్ష

**▸▸రూ.10 వేల జరిమానా విధించిన వరంగల్ ప్రత్యేక కోర్టు....**



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట గ్రామపంచా యతీ కార్యదర్శి కుర్రు కుమారస్వామికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ వరంగల్‌లోని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసుల ప్రత్యేక న్యాయస్థా నం తీర్పు వెలువరించింది. అక్టోబర్ 26న ప్రత్యేక న్యాయమూర్తి, మూడవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి క్షమా దేశ్‌పాండే తీర్పు ఇచ్చారు. నిందితు డికి రూ.10,000 జరిమానా కూడా విధించారు.

**▸▸రూ.4 వేల లంచం డిమాండ్....** ఏసీబీ వివరాల ప్రకారం 2008 సెప్టెంబర్ 6న శాయంపేట గ్రామపం చాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కుర్రు కుమా రస్వామి, పశువైద్యశాల నిర్వహిస్తున్న భవనానికి సంబంధించి సుమారు రూ.25,500 ఇంటి అద్దె బిల్లును తయారు చేయ డం, ఆ మొత్తానికి ఫిర్యాదు దారుడి అనుకూలంగా చెక్కు జారీ చేయడం వంటి అధికారిక పనుల కోసం రూ.4,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించా రు. ఈ ఘటనపై నమోదైన కేసు విచారణ అనంతరం, సీసీ నంబర్ 05/2024 ద్వారా విచారణ జరిపిన న్యాయస్థానం, అవినీతి నిరోధక చట్టం, 1988లోని సెక్షన్లు 7, 13(1)(డి)తో కలిపి 13(2) కింద నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ శిక్ష విధించింది.

**▸▸లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫిర్యాదు చేయండి...** ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. తెలంగాణ ఏసీబీని వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా, అలాగే ఫేస్‌బుక్‌లో తెలం గాణ ఏసీబీ అధికారిక పేజీ ద్వారా కూడా సంప్రదిం చవచ్చని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఏసీబీ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి కూడా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదు దారుల పేర్లు, వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు తెలిపారు.



# ఎల్ ని నో ప్రభావం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**▸▸నీరుని వృధా చేయకూడదు.**

**▸▸నీటి సరఫరాపై ముందస్తు చర్యలు చేపట్టాలి.**

**▸▸సుంకరి మనిషా శివకుమార్**

**▸▸16 వ డివిజన్ మాజీ కార్పొరేటర్.**



**కాశిబుగ్గ, నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారంలో రాబోయే ఎల్ ని నో ప్రభావంతో తలెత్తే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు మాజీ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పర్యటించి, బావులు, బోర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ నీటి సమస్య తలెత్తకుండా మోటార్లకు మరమ్మతులు చేయించి సిద్ధంగా ఉంచాలని కోరారు. అలాగే పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, పాత పైప్‌లైన్‌ను తనిఖీ చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందించేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కోరారు. అలాగే ధర్మారం రైల్వే గేట్ అవతల రహదారులపై పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జవాన్, వాటర్‌మెన్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటంతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం!

**▸▸గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన జైపూర్ జర్నలిస్టుల జేఏసీ....**

**▸▸ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, ప్రెస్ భవనానికి మంత్రి హామీ...**



**జైపూర్, నేటిధాత్రి:** ఐక్య పోరాటంతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం వృత్తిపరమైన హక్కుల సాధనకు, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జర్నలిస్టుల ఐక్యతే శరణ్యమని జైపూర్ మండల పాత్రికేయులు స్పష్టం చేశారు. మండల పరిధిలోని వివిధ పత్రికల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులంతా సోమవారం ఒకే తాటిపైకి వచ్చి 'జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)'గా ఏర్పాటయ్యారు. సమాజ హితమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, నివాస గృహాలు, ప్రెస్ భవనం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ? ఈ క్రమంలో వేలాల పుష్కర పనుల ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని జర్నలిస్టుల జేఏసీ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తమకు ఎదురవుతున్న పలు సమస్యలతో పాటు నివాస స్థలాలు, ప్రెస్ భవన అవసరాన్ని వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. **జైపూర్, నేటిధాత్రి:** ఐక్య పోరాటంతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం వృత్తిపరమైన హక్కుల సాధనకు, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జర్నలిస్టుల ఐక్యతే శరణ్యమని జైపూర్ మండల పాత్రికేయులు స్పష్టం చేశారు. మండల పరిధిలోని వివిధ పత్రికల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులంతా సోమవారం ఒకే తాటిపైకి వచ్చి 'జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)'గా ఏర్పాటయ్యారు. సమాజ హితమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, నివాస గృహాలు, ప్రెస్ భవనం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ? ఈ క్రమంలో వేలాల పుష్కర పనుల ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని జర్నలిస్టుల జేఏసీ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తమకు ఎదురవుతున్న పలు సమస్యలతో పాటు నివాస స్థలాలు, ప్రెస్ భవన అవసరాన్ని వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు.

**▸▸మంత్రి సానుకూల స్పందన -- త్వరలోనే నిధుల మంజూరు...**

జర్నలిస్టుల విజ్ఞప్తిపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అత్యంత సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తూ సమాజ వికాసానికి కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు కల్పిస్తామని, జైపూర్‌లో పూర్తిస్థాయి వసతులతో ప్రెస్ భవన నిర్మాణానికి త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. మంత్రి హామీ పట్ల జర్నలిస్టుల జేఏసీ నాయకులు, సభ్యులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.

**▸▸జర్నలిస్టుల భవనమే ఆశయం....**

గత కొంతకాలంగా సమన్వయ లోపం కారణంగా నిలిచిపోయిన సంక్షేమ ఫలాలను, హక్కులను ఇకపై పోరాడి సాధించుకోవాలని జేఏసీ నేతలు నిశ్చయించారు. వృత్తిపరమైన చర్చలు, సమావేశాలు, సమాచార మార్పిడికి కేంద్రబిందువుగా ఉండేలా జైపూర్‌లో మోడల్ ప్రెస్ భవనాన్ని నిర్మించుకోవడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, ఇచ్చిన హామీలు త్వరగా అమలు అయ్యేలా శ్రమిస్తామని స్పష్టం చేశారు. ? ఈ కార్యక్రమంలో జైపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు దుస్స భూమన్నతో పాటు వి. శ్రవణ్‌కుమార్, పి. దుర్గాప్రసాద్, ఎన్. బాలరాజ్‌గౌడ్, పల్ల రాజశేఖర్, కె. వివేక్ సాయి, శేఖర్, పి. రమేష్‌గౌడ్, నేరెళ్ల నరేష్ గౌడ్, సతీష్, వెంకటేష్, తిరుపతి, సాయిబాబా, భీమరాజ్ తదితర వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళి.



**▸▸పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయం....**

**▸▸ఆర్కేపి ఎస్ఐ జాడీ శ్రీధర్....**

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** దేశ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామకృష్ణాపూర్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా అమర పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఠాగూర్ స్టేడియం నుంచి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ సూపర్ బజార్ చౌరస్తా వరకు కొనసాగింది. స్థానిక ఎస్ఐ జాడి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని ర్యాలీగా సాగిన పోలీసులు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం పోరాడిన పోలీసుల సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల చిత్రపటాలకు పూలతో నివాళులర్పించి, కొవ్వొత్తులు వెలిగించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేస్తూ ప్రాణత్యాగం చేసిన అమర పోలీసుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీసుల త్యాగాలను గుర్తుచేసుకోవడమే కాకుండా, ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ నిర్వహిస్తున్న బాధ్యతలను తెలియజేస్తుందని పేర్కొన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్, పల్లె రాజు, సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ తిరుపతి, పెద్దపల్లి ఉప్పలయ్య, పిఈటిలు దుబ్బ శ్రీనివాస్, బెల్లం శ్రీనివాస్, బోయిన శ్రీనివాస్, కట్ట ఈశ్వర చారి, డిప్పు శ్రీనివాస్ , రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం ధర దోపిడికి అడ్డుకట్ట వేయాలి

**▸▸బ్లాక్ మార్కెట్ వ్యాపారులపై చర్య తీసుకోవాలి....**

**▸▸సిపిఐ ఎంఎల్ జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్....**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఎల్ నీ నో ప్రభావంతో దిగుమతి తగ్గిందని సాకుతో బియ్యం ధరలు అడ్డగోలుగా పెంచి విక్రయిస్తున్న వ్యాపారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి పరిస్థితులను ఆసరా తీసుకొని కొంతమంది వ్యాపారులు బియ్యం నిల్వలను అక్రమంగా దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించి సామాన్య మధ్యతరగతి ప్రజల పైన విపరీతమైన భారాలను మోపుతున్నారు ఒక కిలో బియ్యం 90 నుండి 100 రూపాయలకు అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు ఇప్పటికే నిత్య అవసర సరుకుల పైన విపరీతమైన ధరల పెంచుతున్నారు మధ్యతరగతి సామాన్య ప్రజలు కొనుగోలు చేసే శక్తి లేకుండా చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వం ప్రతి నిత్యవసరవస్తువు పైన విపరీతమైన రేట్లు పెంచుతుంది ఒకపక్క పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచడం కాకుండా విపరీతంగా నిత్యవసర సరుకుల ధరలు పెంచుతున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మధ్యతరగతి ప్రజలకు సామాన్య ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం నెలకు 12 కిలోలు ఇవ్వాలని రేషన్ షాప్ ద్వారానే 14 రకాల నిత్యవసర సరుకులు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌరసరఫర అధికారులు తక్షణమే జిల్లావ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమంగా నిలువ ఉంచుకొని అధిక రేట్లకు బియ్యం అమ్ముతున్న దళారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు

# వర్షపు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు



**▸▸కాన్కూర్ జీపీ కార్యాలయంలో ప్రారంభించిన సర్పంచ్..**

**జైపూర్, నేటిధాత్రి:** వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో జైపూర్ మండలం కాన్కూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం పైకప్పు వర్షపు నీటి సేకరణ ఇంకుడు గుంతలను సర్పంచ్ సాగరిక -వెంకటేశ్వర్లు ఎంపీడీవో శ్రీపతి బాపురావు తో కలిసి ప్రారంభించారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించేలా ఇంకుడు గుంతలు ఉపయోగపడతాయి అని తెలిపారు. వీటి ద్వారా భూగర్భ జలాల పెంపునకు దోహదపడటంతో పాటు భవిష్యత్తులో నీటి కొరతను తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. నీటి సంరక్షణలో భాగంగా ఇలాంటి చర్యలు చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల భూ.. సమస్యలకు చెక్.!



**భూభారతి డిజిటల్ సర్వేపై.. రైతులకు అవగాహన**

**రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి! అధికారులు**

**బాలానగర్, నేటిధాత్రి:** బాలానగర్ మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి రైతులకు భూభారతి డిజిటల్ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిజిటల్ సర్వే విధానం, భూముల వివరాల నమోదు, సర్వే ప్రక్రియకు సంబంధించిన అంశాలను రైతులకు వివరించారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని, సర్వే సమయంలో అధికారులకు అవసరమైన సమాచారం అందించి సహకరించాలని సూచించారు. అప్పాజీ పల్లిలో 683.05 ఎకరాలు, శేరిగూడలో 373. 36 ఎకరాల భూమిని డిజిటల్ సర్వే నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతావత్ వెంకటేష్ నాయక్, ఆర్ఐ ఇనాయత్ అలీ, సర్వేయర్ జుబేర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీసుల విధులపై విద్యార్థులకు అవగాహన



**▸▸జైపూర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 'ఓపెన్ హౌస్'**

**జైపూర్, నేటిధాత్రి:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం జైపూర్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక పాఠశాల విద్యార్థుల కోసం 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీసుల విధులు, స్టేషన్ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణకు చేపడుతున్న చర్యలపై సమగ్ర అవగాహన పొందారు. జైపూర్ ఎస్సై భూమేష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేషన్‌లోని రిసెప్షన్ డెస్క్, మహిళా హెల్ప్ డెస్క్, కేసుల నమోదు ప్రక్రియ, లాకప్ గదుల నిర్వహణ తీరు తెన్నులను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. విపత్తులు, అత్యవసర సమయాల్లో 'దయల్ 112'కు మరియు సైబర్ నేరాల బారిన పడితే '1930' నంబరుకు వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారుల ద్వారా అవగాహన కల్పించారు. అలాగే మహిళలు, బాలబాలికల రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'మహిళా హెల్ప్ డెస్క్' ప్రాధాన్యతను తెలిపి చైతన్యపరిచారు. దేశ రక్షణ, సమాజ భద్రత కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాల పట్ల గౌరవం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ 'ఓపెన్ హౌస్' కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ, వారి విధులు, సమాజ రక్షణలో పోలీసుల పాత్రపై స్పష్టమైన అవగాహన పెరగడమే కాకుండా, పోలీసు శాఖపై నమ్మకం, గౌరవం మరింత పెరుగుతాయని ఎస్సై భూమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణకు దేశవ్యాప్త ప్రచారం

**▸▸జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలు**

**▸▸జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలు.**

**▸▸అతిథులుగా పాల్గొన్న గౌరవనీయులు జడ్జీలు**

**▸▸బంగారు భవిష్యత్తు నేటి బాలల పరిరక్షణతో సాధ్యమన్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి తాడూరు మహతి వైష్ణవి**

**▸▸నేటి ఆధునిక కాలంలో ఫోన్ వాడకం పై జాగ్రత్త అవసరం**

**▸▸మొబైల్ ను జాగ్రత్తగా వాడటం అలవాటు చేసుకోవాలి.**



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోజాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీచే ప్రారంభించబడిన సురక్షిత్ బచ్‌పన్ అభియాన్, పిల్లలను రక్షించడానికి ఉద్దేశించిన దేశవ్యాప్త ప్రచారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహనా కార్యక్రమాలు జరిగాయి. గణపురం మండలం లోని మహాత్మ జ్యోతిరావు పూలె బి సి గురుకుల పాఠశాలలో సమావేశం నిర్వహించారు. అతిదిగ పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి తాడూరు మహతి వైష్ణవి గారు మాట్లాడుతూ దేశ బంగారు భవిష్యత్తు నేటి బాలల పరిరక్షణతో సాధ్యమన్నారు. పోక్సో నేరాల నివారణ, సైబర్ మోసాల నుండి పిల్లల్ని కాపాడుకోవడం మన ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. విద్యార్థులు పాఠశాల స్థాయినుండి అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. మొబైల్ ను జాగ్రత్తగా వాడటం అలవాటు చేసుకోవాలి అని పేర్కొన్నారు. చెల్పూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మరో కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల మాట్లాడుతూ ప్రతి బిడ్డ బాల్యం మనందరి బాధ్యత అని అన్నారు. చాలా మంది పిల్లలకు తమ హక్కులు తెలియవు, సహాయం ఎలా పొందాలో తెలియదు. దీన్ని మార్చడమే ఈ ప్రచారం లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటస్వామి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సూపరింటెండెంట్ రఘురాం, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది అంబాల దేవేందర్, గోపాల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పెండెం కట్టయ్య సేవలు వెలకట్టలేనివి



**▸▸ఘనంగా పెండెం కట్టయ్య 29వ వర్ధంతి...**

**▸▸నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్, కాంగ్రెస్ శ్రేణులు...**



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, దాని ఉనికిని కాపాడడంలో సీనియర్ నేత, స్వతంత్ర సమరయోధుడు పెండెం కట్టయ్య చేసిన సేవలు వెలకట్టలేనివని, ఆయన ఆశయాలు చిరస్మరణీయమని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతల సాంబరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, జిల్లా అధికార ప్రతినిధి ఎర్ర యాకూబ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు నర్సంపేట పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో పెండెం కట్టయ్య 29వ వర్ధంతిని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి ఆయన రాజకీయ వారసుడు, మనుమడు, తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్‌లతో కలిసి కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కీర్తిశేషులు పెండెం కట్టయ్య తన తుదిశ్వాస వరకు నర్సంపేట ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిస్వార్థంగా శ్రమించారని కొనియాడారు. పార్టీ కోసం ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో, పలు సందర్భాల్లో ప్రత్యర్థి వర్గాలతో పోరాడి నియోజకవర్గంలో పార్టీ జెండాను ఎగరవేశారని స్మరించుకున్నారు. కట్టయ్య ఆశయాలను ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, కౌన్సిలర్లు ముత్తినేని వెంకన్న, ఎలకంటి విజయ్ కుమార్, మాదాసి రవి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, కాంపెల్లి వీణ విజేందర్ రెడ్డి, బాణాల ప్రసన్న శ్రీనివాస్, వేల్పుల శ్రీలత, పొన్నాల మనీషా ప్రకాష్, చీకటి స్వరూప ఓదయ్య గౌడ్, ఇస్లావత్ రామా గోపి నాయక్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, మోటం రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్కే షఫిక్, సొసైటీ డైరెక్టర్లు కీసర వెంకటేశ్వర్లు, లాక్కార్స్ రమేష్, చిప్ప లక్ష్మణ్, మాజీ ప్రజా ప్రతినిధులు కాట ప్రభాకర్, గాజుల రమేష్, పేరం బాబురావు, అజ్మీర శంకర్ నాయక్, గండి గిరి, వార్డు అధ్యక్షులు, వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

▶▶ఘనంగా కొమురం భీమ్ 86వ వర్ధంతి వేడుకలు...

▶▶ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్, జంగంపల్లి రాజేందర్....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** గిరిజన హక్కుల కోసం, జల్--జంగల్--జమీన్ నినాదంతో పోరాడిన ఆదివాసీ వీరుడు కొమురం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్, జంగంపల్లి రాజేందర్ పిలుపునిచ్చారు. కొమురం భీమ్ 86వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రగిరి శంకర్, జంగంపల్లి రాజేందర్ మాట్లాడుతూ, కొమురం భీమ్ తన జీవితాన్ని గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం అంకితం చేశారని పేర్కొన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి, ఆదివాసీల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. గిరిజనులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కొమురం భీమ్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలని కోరారు. కొమురం భీమ్ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన పోరాట మార్గంలో ముందుకు సాగడమే నిజమైన నివాళి అని చంద్రగిరి శంకర్ పేర్కొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలి

▶▶ఓటు బచావో దేశ్ బచావో నినాదంతో పని చేయాలి...

▶▶ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఎస్ఐఆర్ ప్రక్రియ మూడో దశలో భాగంగా "ఓటు బచావో -- దేశ్ బచావో" ప్రచార కార్యక్రమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏ) సమావేశం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏఐసీసీ అబ్జర్వ్ కెబిఆర్ నాయుడు, ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, తెలంగాణ స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, హాజరైనారు అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా బీఎల్ఏలు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమని, దాని పరిరక్షణ కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. "ఓటు బచావో -- దేశ్ బచావో" కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని ఆయన పేర్కొన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసు మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసు మాజీ పట్టణ అధ్యక్షుడు దేవాన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఆకుల శ్రీధర్

**పరకాల, నేటిధాత్రి:**



ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పరకాలకు చెందిన ఆకుల శ్రీధర్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీధర్ తెలిపారు. ఆయన నియామకంపై పలువురు ఫోటోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# గోవింద వసంత మృతికి బీజేపీ నాయకుల సంతాపం

**పరకాల, నేటిధాత్రి:**



దామెర మండలం పులుకుర్తి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గోవిందు శ్రీధర్ తల్లి గోవింద వసంత మృతి పట్ల బీజేపీ నాయకులు సంతాపం తెలిపారు. బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మృతురాలి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ దామెర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా నాయకుడు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సూర చందర్, నాయకులు గన్ను సతీష్, పెంచాల జగన్, పెరుక శ్రీనివాస్, ఈదునూరి రాకేష్, బూత్ అధ్యక్షుడు భూతం రాజు, బీజేపీ కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో 54 గ్రామాల్లో 146 అక్రమ బెల్ట్ షాపులను నివారించాలి.




**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం విలేకరుల సమావేశంలో వుకే శ్రావణ్, కల్తీ సుదర్శన్ లు మాట్లాడుతూ గుండాల మండలంలో 54 గ్రామాలు ఉన్నాయి. అక్రమ బెల్ట్ షాపులు 146 ఉన్నాయి. బెల్ట్ షాపుల ముసుగులో గుడుంబా, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు అమ్ముతున్నారు. ఇది సాక్షాత్తు గుండాల మండల ప్రజలకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలు చేస్తున్న క్రమంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో బెల్ట్ షాపులను మూసేస్తానని వాగ్దానం చేశారు. అధికారంలోకి వచ్చి గద్దె ఎక్కిన తర్వాత బెల్ట్ షాపులను పట్టించుకోకుండా రాష్ట్రంలో అన్ని గల్లీలు, పల్లెల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పెరగడానికి కారణమయ్యారు. గుండాల మండలం ఆదివాసి ప్రాంతం. ఈ ప్రాంత ప్రజలను మద్యం పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అనే కాంగ్రెస్ పార్టీ గుండాల మండల ప్రజలను దోపిడీ చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రజాపాలన ప్రభుత్వం, సంబంధిత అధికారులు చూసి చూడనట్లు ఉండకుండా అక్రమ బెల్ట్ షాపుల దోపిడీని అరికట్టాలి. గుండాల మండలంలో అక్రమంగా ఉన్న 146 బెల్ట్ షాపుల్లో గుడుంబా, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు ఏరులై పారుతున్నాయి. 54 గ్రామాల ప్రజల, యువకుల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నాయి. తక్షణమే సంబంధిత అధికారులు అక్రమ బెల్ట్ షాపులను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. లక్ష్మీదేవి పల్లి గ్రామం వాళ్ళు, అలాగే పడుకోనిగూడెం, రోళ్ళగడ్డ, లింగగూడెం గ్రామ పంచాయతీల్లో మా గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మొద్దని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ఆ గ్రామ పంచాయతీల ప్రజలకు అభినందనలు తెలియజేశారు. అలాగే ముత్తాపురం, మామకన్ను, కాచినపల్లి గ్రామ పంచాయతీలలో తీర్మానం జరపాలని పాలకమండలితో చర్చలు జరుపుతున్నాము కాబట్టి త్వరలోనే తీర్మానాలు చేయబోతున్నారు. అట్లాగే గుండాల గ్రామ పంచాయతీ పాలకమండలి కూడా చర్చించుకుని గుండాల గ్రామ పంచాయతీలో మద్య నిషేధం చేయాలని. ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ కోరారు.

# ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్‌ను నిలదీసిన ఎర్రబెల్లి

▶▶రైతులు, మహిళలు, నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి...

▶▶పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతివ్వాలి...



**తొర్రూరు, నేటిధాత్రి:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

**▶▶మహిళలు, నిరుద్యోగులకు భరోసా ఏది...** మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని, పేద కుటుంబాలను ఆదుకుంటామని ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలను విస్మరించడం సరికాదని విమర్శించారు.

**▶▶రైతులకు ఇచ్చిన హామీలేవి...** రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతు భరోసా పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాగు ఖర్చులు పెరిగి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రభుత్వం వారికి అండగా నిలవాలని అన్నారు.

**▶▶పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతివ్వాలి...** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును ప్రజలకు వివరించడంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పట్టభద్రులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాబురావు....



**గణపురం, నేటిధాత్రి:** సూపర్ ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం లోటు, నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాబు రావు సూచించారు. నీటి లభ్యత, నేల స్వభావం, స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఆరుతడి పంటలుగా జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, శనగ, వేరుశనగ, నువ్వులు, ఆముదం వంటి పంటలను అనుకూల పరిస్థితుల్లో సాగు చేసుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవడం ద్వారా నీటి వనరులను సంరక్షించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. గణపురం మండలం లోని చెల్పూర్ రైతు వేదిక యందు నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్కార్యక్రమంలో భాగంగా భూసంరక్షణ ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించారు. నేల సారాన్ని కాపాడుకోవడానికి, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సమగ్ర సస్యరక్షణ ( ఐపిఎం ), సమగ్ర పోషక యాజమాన్య ( ఐ ఎన్ ఎం ) పద్ధతులను అవలంబించాలని వివరించారు. సమగ్ర సస్యరక్షణ ( ఐ పి ఎం ) పద్ధతుల్లో భాగంగా పంటలను క్రమం తప్పకుండా పరిశీలించడం, పసుపు రంగు జిగురు అట్టలు, ఫెరోమోన్ ట్రాప్‌లు, జీవ నియంత్రణ పద్ధతులను వినియోగించడం, అవసరమైనప్పుడు మాత్రమే సిఫారసు చేసిన పురుగుమందులను వాడటం ద్వారా పంటలపై చీడపీడల ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు. అదేవిధంగా, సమగ్ర పోషక యాజమాన్య ( ఐ ఎన్ ఎం ) పద్ధతుల్లో భాగంగా సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, జీవ ఎరువులను వినియోగించడంతో పాటు నేల పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులను వాడాలని సూచించారు. పంట మార్పిడి, పంట అవశేషాల నిర్వహణ వంటి పద్ధతుల ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, భూసార పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు. ఆరుతడి పంటల ఎంపికను స్థానిక వర్షపాతం, నేల రకం, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాబు రావు , జిల్లా డి హెచ్ ఎస్ ఓ , టిఆర్ వీకే శాస్త్రవేత్త మదన్ మోహన్ రెడ్డి , డి ఆర్ డి ఓ మండల వ్యవసాయ అధికారి , వ్యవసాయ విస్తరణ అధికారులు కళ్యాణ్ ,అమూల్య , పాక్స్ గణపురం ,చెల్పూర్ సీఈఓ లు రైతులు పాల్గొనడం జరిగింది .

# రెండు జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి

పంట రుణాలు మాఫీ చేసి,నష్టపరిహారం తక్షణమే అందించాలి



**పరకాల, నేటిధాత్రి:** వర్షాభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ఆదుకోవాలని, హనుమకొండ,వరంగల్ జిల్లాలను కరువు ప్రభావిత జిల్లాలుగా ప్రకటించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హనుమకొండ,వరంగల్ జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవక భూగర్భ జలాలు అడుగంటిపోయాయని,సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.దిగుబడులు తగ్గడంతో అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని,పంట నష్టంపై క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించాలని కోరారు.అర్హులైన రైతులకు పంటల బీమా పరిహారం చెల్లించడంతోపాటు సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సమితి జిల్లా నాయకులు నుకినే సుధాకర్,చౌల రామారావు,అంబిరి శ్రీనివాస్,బిక్షపతి,మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క సహకారంతో "జలసిరి" పథకానికి భారీగా నిధులు.

▶▶జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి...



**మంగపేట, నేటిధాత్రి:** వి బి జి రామ్ జీ పథకం ద్వారా తెలంగాణ ప్రభుత్వం జలసిరి పనులను చేపట్టేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క గారి కృషితో భారీగా నిధులు మంజూరైనట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు మంగళవారం ఆయన పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో జలసిరి పథకంలో భాగంగా ఇంకుడు గుంతలు తవ్వి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని భవిష్యత్ తరాలకు జల సంపదను పెంపొందించే విధంగా జలసిరి పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు ఈ పథకానికి అత్యధికంగా నిధులు మంజూరు అయ్యేలా విశేష కృషి చేసిన మంత్రి సీతక్క గారికి రైతాంగం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ పథకంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన కోరారు జలసిరి పథకం సన్నా చిన్నకారూ రైతాంగానికి ఎంతో ఉపయోగంగా ఉ ందని వంద శాతం రాయితీతో పంట కుంటల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు ఇంకుడు గుంతలు పంట కుంటలు బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ మొదలైన నిర్మాణాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని బోరువెల్స్ లో నీటిమట్టం పెరుగుతుండటం సాగునీటి లభ్యత పెరిగి పంట దిగుబడులు అధికంగా రావడంతో పాటు వర్షాభావ పరిస్థితులను సులభంగా ఎదురుకోవచ్చునని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అకినేపల్లి మల్లారం గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి ఎట్టి రాంబాబు ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ మస్తాన్ వలి కారోబార్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ సిబ్బంది కుసుని సీతారాములు మలబంటి ఆనందం స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ డ్రోన్ పోటీకి గీతం క్యాడెట్ల ఎంపిక



▶▶తెలంగాణ నుంచి నలుగురు ఎంపిక....

▶▶అందులో ఇద్దరు గీతం ఎన్.సి.సి. క్యాడెట్లు...

**పాటన్‌చేరు, నేటిధాత్రి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని ఎన్.సి.సి. క్యాడెట్లు మరోసారి తమ సత్తా చాటారు. అఖిల భారత అంతర్–డైరెక్టరేట్ డ్రోన్ పోటీ 2026లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ (ఏపీడటీ) డైరెక్టరేట్ కు ప్రాతినిధ్యం వహించడానికి ఇద్దరు గీతం ఎన్.సి.సి. క్యాడెట్లు ఎంపికయ్యారు. తమిళనాడులోని తిరుచెంగోడ్ లో గల కె.ఎస్. రంగస్వామి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ (కేఎస్ఆర్సీటీ)లో ఈనెల 23 నుంచి నవంబర్ 4 వరకు జరుగుతున్న పోటీలలో వీరు పాల్గొంటున్నారు. ఈ జాతీయ స్థాయి పోటీకి తెలంగాణ నుంచి కేవలం నలుగురు క్యాడెట్లు మాత్రమే ఎంపికవగా, వారిలో ఇద్దరు గీతం హైదరాబాద్ ఎన్.సి.సి. విద్యార్థులు కావడం గమనార్హం. ఎంపికైన క్యాడెట్లు– జూనియర్ అండర్ ఆఫీసర్ ఎ.అభినవ్ సాయి కార్తీక్ (సీనియర్ డివిజన్), జూనియర్ అండర్ ఆఫీసర్ తమ్ములూరి కావ్య (సీనియర్ వింగ్). వారి ఎంపిక డ్రోన్ కార్యకలాపాలలో వారి అంకితభావం, సాంకేతిక నైపుణ్యం, కృషి, ప్రతిభ, నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. గీతం అసోసియేట్ ఎన్.సి.సి. అధికారి లెఫ్టినెంట్ ఎస్. అజయ్ కుమార్ మాట్లాడుతూ, "ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పోటీలో మా క్యాడెట్లు డైరెక్టరేట్ కు ప్రాతినిధ్యం వహించడం మాకు గర్వకారణం. వారి విజయం గీతం హైదరాబాదు ప్రోత్సాహాన్ని చాటిచెప్పడమే గాక, తోటి క్యాడెట్లు సాంకేతిక ఆవిష్కరణలను స్వీకరించి, ఎన్.సి.సి. కార్యకలాపాలలో రాణించడానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది" అని అన్నారు. గీతం హైదరాబాదు ఉన్నతాధికారులు కూడా ఈ ఇద్దరు క్యాడెట్ల అద్భుతమైన విజయాన్ని అభినందించి, వారు ఇదే ఉత్సాహాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించి, మరిన్ని విజయాలను అందుకోవాలని అభిలషించారు.

# పౌష్టికాహారంతో చిన్నారుల్లో చురుకుతనం



▶▶చిన్నతనం నుంచే అన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం.

▶▶వల్లభ్ నగర్ అంగన్వాడి టీచర్ కే.వాణి...

**నర్సంపేట, నేటిధాత్రి:** చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం ద్వారా వారిలో చురుకుతనం పెంపొందుతుందని వల్లభ్ నగర్ అంగన్వాడి టీచర్ కే.వాణి అన్నారు. నర్సంపేట డివిజన్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మున్సిపాలిటీ పరిధిలోని వల్లభ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో గల అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ కే.వాణి చిన్నారులకు విద్యతో పాటు వివిధ ఆక్టివిటీ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నెల మంచి మాటలు అనే అంశంపై గుడ్ మార్నింగ్ చెప్పడం, గుడ్ ఆఫ్టర్ నూన్ అని చెప్పడం, చెప్పులు వరసలో పెట్టడం అని చిన్నారులు తెలిపారు. అంగన్వాడి టీచర్ వాణి మాట్లాడుతూ మంచి అలవాట్లు, సంభాషణ, పాటలు పూర్వ గణిత భావనలు,శాస్త్రీయం పరిజ్ఞానం, ఆటలు,కథలు, సృజనాత్మకత, భాషా పరిచయం వంటి అత్యంత ముఖ్యమైన విషయాల పట్ల నేర్పించినట్లు తెలిపారు. పిల్లలు చిన్నతనం నుండే అన్ని విధాల అభివృద్ధి చెందడం కోసం నాణ్యమైన విద్యను బోధిస్తూ పోషకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పండుగలు పూల యొక్క విశిష్టత చిన్నారులు పద్యాలు ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమంలో దివ్యతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జనాభా గణన వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....**



**మంచిర్యాల, నేటిధాత్రి:** జనగణన--2027 2వ దశలో భాగంగా నిర్వహించనున్న జనాభా గణన కార్యక్రమంలో వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య, డైరెక్టరేట్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ రాష్ట్ర కన్సల్టెంట్ కె.కృష్ణయ్య, మాస్టర్ ట్రైనర్ శరణ్య లతో కలిసి జిల్లా స్థాయి అదనపు ఛార్జ్ అధికారులు, మండల స్థాయి ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన మొదటి దశలో గృహాల జాబితా తయారీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులు, సిబ్బంది ప్రస్తుతం 2వ దశలో జనాభా గణనను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. జనగణనకు సంబంధించిన అన్ని అంశాలపై ఛార్జ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లకు అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. జనగణన ప్రశ్నావళిలోని ప్రతి ప్రశ్నపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఏ వివరాన్ని ఏ విధంగా నమోదు చేయాలనే అంశంపై పూర్తి పట్టు సాధించాలని సూచించారు. అధికారులకు 2 రోజుల పాటు శిక్షణ అందించనున్నందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అన్ని అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాలని తెలిపారు. శిక్షణలో భాగంగా డెమో యాప్‌ను ప్రత్యక్షంగా చూపించనున్నందున, దాని వినియోగంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. జనగణన ద్వారా సేకరించే వివరాలు 16వ ఆర్థిక సంఘం నిధులు, గ్రాంట్లు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు సంబంధించిన నిధుల కేటాయింపులపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, సమాచార సేకరణలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు ప్రతి ప్రశ్నను సంబంధిత వ్యక్తిని అడిగి, సమాధానాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని తెలిపారు. మతం, కులం, వైవాహిక స్థితి, వివాహ సమయానికి వయస్సు, తండ్రి, తల్లి పేర్లు, పుట్టిన తేదీ, జన్మస్థలం, మతం వివరాలు, దివ్యాంగత్వానికి సంబంధించిన వివరాలు, అక్షరాస్యత స్థితి, డిజిటల్ అక్షరాస్యత, విద్యాసంస్థలలో ప్రస్తుతం చదువుతున్నారా అనే వివరాలు, 11వ తరగతి / అంతకంటే పై తరగతులలో చదివిన వారికి వర్తించే అత్యున్నత విద్యార్హత, విద్యా విభాగం (స్ట్రీమ్) వివరాలు, ప్రతి ప్రశ్నకు సంబంధించిన ఉద్దేశాన్ని అర్థం చేసుకొని, సమాధానాలను సక్రమంగా, స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. జనాభా గణన ప్రక్రియలో ఎన్యుమరేటర్లు అడగవలసిన ప్రశ్నలను వదిలివేయకుండా ప్రతి వివరాన్ని సేకరించాలని తెలిపారు. ప్రతి వివరాన్ని బాధ్యతాయుతంగా, ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తెలిపారు. శిక్షణలో భాగంగా జనగణన శిక్షకులు జనాభా గణన ప్రశ్నావళిలోని వివిధ అంశాలపై అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య, డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ రాష్ట్ర కన్సల్టెంట్ కె. కృష్ణయ్య, డి వై ఎస్ ఓ రాజేందర్, మాస్టర్ ట్రైనర్ శరణ్య, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత జనగణన అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చామకూరి అజేయుడు ఎన్నిక...**



**నెక్కొండ, నేటిధాత్రి:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చామకూరి అజేయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో ఆయనను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నట్లు సంఘం ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సుమారు 50 వేల మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి సత్తు వెంకన్న తదితర నాయకుల ఆధ్వర్యంలో సంఘం కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కుల సాధనకు కృషి చేస్తానని చామకూరి అజేయుడు పేర్కొన్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు ఉద్యోగులు, సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన గౌడ సంఘం కమిటీని సన్మానం చేసిన మంద మహేష్



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక గౌడ సంఘం అధ్యక్షుడు గా ఎన్నికైన మంద రవి గౌడ్ ,ఉపాధ్యక్షుడు మచ్చిక శంకర్ గౌడ్ ని శాలువ తో ఘనంగా సన్మానించిన గణపురం బిజెపి పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో బిజెపి గణపురం మండల పార్టీ కన్వీనర్ మంద మహేష్, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మాదాస్ మొగిలి గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్ గణపురం గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రఆర్యవైశ్య మహాసభ, దాచేపల్లి శ్రీనివాసులు కి నియామక పత్రం అందజేత



**కల్వకుర్తి, నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన దాచేపల్లి శ్రీనివాసులు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ గా బాధ్యత లు అప్పగించి నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా శాలువా తో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా దాచేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్యవైశ్యులందరినీ రాజకీయంగా చైతన్యవంతులను చేసి ఏకతాటిపైకి తీసుకువస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు . గంధం కిరణ్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గంప శ్రీనివాసులు,యువజన నాయకులు ఆకారపు శివ కుమార్,పోల నరేష్ కూన సంతోష్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొని శ్రీనివాసులు కి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏడుగుట్టల తండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**బాలానగర్, నేటిధాత్రి:** జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని ఏడుగుట్టల తండాలో మంగళవారం సర్పంచ్ కవిత రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట రాము నాయక్, మాజీ సర్పంచ్ హనుమ నాయక్, వార్డు సభ్యులు, తండావాసులు పాల్గొన్నారు.

# పరకాల 10వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు మాధారం కాలనీలో నూతన సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలనీలోని పోచమ్మ గుడి నుంచి బంధం రోడ్డు వరకు చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునిల్, కమిషనర్ పవన్ సమక్షంలో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీ వాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు గా నమోదు చేసుకోండి





**సిపిఎం మండల నాయకులు తోలేం గోపి...**

**గుండాల, నేటిధాత్రి:** త్వరలో జరగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో డిగ్రీ పూర్తి చేసిన వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సిపిఎం పార్టీ గుండాల మండలం నాయకులు తోలేం గోపి, ఊకె వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి నంబర్ 6 తేదీ వరకు అవకాశం ఉందన్నారు డిగ్రీ పట్టా లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్ ఫోటో ఆధార్ ఓటర్ కార్డ్ వివరాలు స్వయంగా అప్లోడ్ చేసుకొని మొబైల్ ఫోన్ ద్వారా కూడా ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకొని వినియోగించుకోవాలని కోరారు. పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకొని త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో చైతన్యవంతమైన పట్టభద్రులు నిరుద్యోగుల ప్రజల పక్షాన నిలబడే అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

# విద్యార్థినులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....**

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, హాజీపూర్ మండలం కర్ణమామిడిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించి విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాబోధన, రిజిస్టర్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తరగతులలో వెనుకబడిన విద్యార్థినులను గుర్తించి, వారి అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం సకాలంలో అందించాలని, పాఠశాలలలో పరిశుభ్రతను పాటించాలని, విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. వైద్యులు, వైద్య సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ, రోగులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శివాని పబ్లిక్ స్కూల్ లో వ్యాసరచన పోటీలు



**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోటీలు: సీఐ శ్రీనివాస్**

**నర్సంపేట, నేటిధాత్రి:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మండలంలోని రామవరం శివారు శివాని పబ్లిక్ స్కూల్ మంగళవారం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. డ్రగ్స్ మరియు సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసుల పాత్ర అనే అంశాలపై 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీ రాహుల్ వర్మ మాట్లాడుతూ, విద్యార్థులలో సామాజిక అవగాహన పెంపొందించడమే ఈ పోటీల లక్ష్యమని, పోలీసులు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మొలుగూరి సురేందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖాకీలా మానవత్వం.. తల సేమియా పిల్లల కోసం పోలీసుల రక్తదానం!



**కోదాడ, నేటిధాత్రి:** విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడంతో పాటు.. ప్రాణాపాయంలో ఉన్న చిన్నారులకు అండగా నిలిచేలా పోలీసులు సేవా స్ఫూర్తినిచాటారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం మంగళవారం కోదాడ పట్టణ పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్‌కు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు 200 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు తరచూ రక్తం అవసరమవుతుందని, వారికి అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకునే సందర్భాన్ని సామాజిక సేవకు వేదికగా మార్చి రక్తదానం చేయడం కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ.. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని పేర్కొన్నారు.



ముఖ్యంగా నిరంతరం రక్తం అవసరమయ్యే తలసేమియా చిన్నారులకు రక్తదాతలు అండగా నిలవాలని సూచించారు. యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్, రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి, మునగాల సీఐ ప్రతాప్‌లింగం, హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, సబ్ డివిజన్‌కు చెందిన ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, రక్తదాతలు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్లపల్లి మండలంలో అభివృద్ధికి ఎమ్మెల్యే భారీ నిధులు - 11 గ్రామాల్లో నూతన భవనాలకు శంకుస్థాపన

**మహిళా సాధికారత, పిల్లల సంక్షేమమే లక్ష్యం – ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో మంగళవారం సందడి నెలకొంది. నియోజకవర్గ ఎమ్మెల్యే మండలంలోని 11 గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామాల్లో మహిళల కోసం మహిళా సమైక్య భవనాలు, చిన్నారుల కోసం అంగన్వాడీ భవనాలు, పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇస్సిపేట గ్రామంలో అంగన్వాడీ భవనం, మేదరమెట్ల లో మహిళా సమైక్య భవనం, గ్రామ పంచాయతీ భవనం, అంకుశాపూర్ లో అంగన్వాడీ, మహిళా సమైక్య భవనాలు, మొగుళ్లపల్లి లో మహిళా సమైక్య భవనం, కొరికిశాల లో గ్రామ పంచాయతీ భవనం, బద్దంపల్లి లో అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, ఇప్పలపల్లి, పర్లపల్లి, పిడిసిల్ల, కాసులపాడు గ్రామాల్లో మహిళా సమైక్య భవనాలు, పెద్దకోమటిపల్లి లో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా సాధికారతే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామంలో మహిళలకు సొంత భవనం ఉండాలనే ఉద్దేశంతో మహిళా సమైక్య భవనాలు నిర్మిస్తున్నామని, చిన్నారులకు మెరుగైన వసతుల కోసం అంగన్వాడీ భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ సొసైటీ చైర్మన్ సంపెల్లి నరసింహారావు జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు, సర్పంచులు, , వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద

# నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌ను తనిఖీచేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

**పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి...**

**సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్ సేవల నిర్వహణపై సూచనలు...**

**గంజాయి, గుడుంబా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి....**



**మహబూబాబాద్, నేటిధాత్రి:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్, నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లోని విధుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, సాంకేతిక వ్యవస్థల వినియోగం, నేర నియంత్రణ చర్యలపై ఎస్సై కరుణాకర్ ను అడిగి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరు, వాటి నిరంతర పర్యవేక్షణ, పై ఆరా తీశారు. పోలీస్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎస్పీ సూచించారు. గ్రామాల సందర్శనలను క్రమం తప్పకుండా చేపడుతూ, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, ప్రజలతో సమన్వయం పెంపొందించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న పరిణామాలపై నిరంతరం నిఘా ఉంచి శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీటీఎన్ఎస్ సి సి టి ఎన్ ఎస్, ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న పోలీస్ సేవలు, కేసుల నమోదు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పోలీస్ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగం, గుడుంబా తయారీ మరియు విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానిత వ్యక్తుల కదలికలను నిశితంగా పరిశీలిస్తూ, పాత నేరస్థులు, పునరావృత నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తూ, అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు సమర్థవంతమైన తనిఖీలు చేపట్టాలని తెలిపారు. నేరాల నియంత్రణ, అక్రమ రవాణా నిరోధం, ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ ప్రజలకు భద్రతాభావాన్ని కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సూచించారు.

# తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ భేటీ..

**సోదరుడి కుమారుడి నిశ్చితార్థానికి ఆహ్వానం..**



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిపటాన్చెరుశాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం సాయంత్రం ఎర్రవల్లి లోని కెసిఆర్ ఫామ్ హౌస్ లో.. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తో కలిసి.. కేసీఆర్ ని కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 30వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సందీప్ రెడ్డి నిశ్చితార్థ వేడుకకు హాజరు కావాలని కేసీఆర్ ని ఎమ్మెల్యే జిఎంఆర్ఆహ్వానించారు. అనంతరం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కెసిఆర్ కి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.












# Security, Skills, and Investment: The Success Formula for the 'Fourth City'!







- **New Police Commissionerate launched to instill confidence for investments.**
- **Tech-driven policing deployed to safeguard the AI City and Pharma Hubs.**
- **A dedicated Commissionerate established as a protective shield, even before the arrival of industries.**
- **Inspection of the Skills University project; foundation stone laid for the 'NIUM' campus.**
- **The 'City of the Future' set to serve as a showcase for the upcoming Global Summit in December.**
- **A new era of development for Telangana, blending education with modern governance.**
- **Everything in readiness for the Global Summit.**
- **Chief Minister to host a 'curtain-raiser' event in Delhi on October 29.**
- **A strategic initiative to groom human resources in alignment with industrial requirements.**

**NetiDhathri , Hyderabad :**
Chief Minister Anumula Revanth Reddy conducted a whirlwind visit today (October 19, 2026) to the 'Bharat Future City' area in Ranga Reddy district. This visit highlighted the ambitious measures being taken by the government to strengthen industrial, educational, and administrative frameworks in a region poised to become a primary growth corridor for Hyderabad. The office building of the newly established 'Future City Police Commissionerate' in Ibrahimpatnam was inaugurated. A visit was made to the 'Young India Skills University' within the Future City area to inspect the ongoing construction work. Preparations for the 'Invest Telangana Global Summit 2026,' scheduled to be held from December 7 to 9, were reviewed. The foundation stone was laid for the 'National Institute of Urban Management' (NIUM) campus building in Kurmidda village, Yacharam mandal. Subsequently, a high-level review meeting was held with officials regarding the Future City master plan and future course of action.

### Assurance for Investments: Establishment of a Dedicated Police Commissionerate

Hyderabad is set to shine even brighter on the global map with the development of a 'fourth city.' In 'Bharat Future City'—a project taking shape with world-class infrastructure—the government has established a dedicated Police Commissionerate, placing the highest priority on law and order. This decision was made not only to support the establishment of industries but also to ensure the security of upcoming institutions like the 'Young India Skills University' and the 'National Institute of Urban Management' (NIUM). Notably, this Commissionerate has been launched ahead of the Global Investors Summit scheduled for December. It serves as a foundation to attract a significant influx of investments into the real estate and industrial sectors. 'Future City' is expanding rapidly, evolving beyond just a real estate development into a major industrial and commercial hub. For large global corporations to invest here, international-standard law and order are essential; hence, the government has set up this specialized Police Commissionerate. This strategic move, aimed at strengthening law and order, is designed to instill confidence among international entrepreneurs and investors. This is the fourth police commissionerate established within the Greater Hyderabad area, following Hyderabad, Cyberabad, and Malkajgiri (formerly Rachakonda). It was formed by carving out key areas from the jurisdictions of Cyberabad and Rachakonda. Typically, police jurisdictions are reorganized only after cities expand, populations grow, and crime rates rise. However, for the 'Future City' project, the government is employing a modern strategy: "planning leads development." By establishing an international-standard security ecosystem well before the arrival of industries or a significant increase in population, the region has been transformed into an "investment-ready" hub. The prestigious 'Invest Telangana Global Summit 2026' is scheduled to take place in the 'Future City' from December 7 to 9. Ahead of this, Chief Minister Revanth Reddy is set to meet with CEOs of global corporations during a curtain-raiser event in Delhi on October 29. When multinational corporations (MNCs) consider investments, law and order is a primary concern; the creation of a dedicated commissionerate sends a strong message that Telangana offers a secure business environment for international organizations. CM Revanth Reddy is set to meet with CEOs of global companies at a curtain-raiser event in Delhi on October 29. When considering investments, multinational corporations (MNCs) primarily look at the state of law and order. By establishing a dedicated commissionerate, a strong message has been sent that Telangana offers a secure business environment for international organizations.

This new commissionerate spans a vast area of approximately 4,337 square kilometers. To ensure administrative convenience and facilitate rapid response, it has been organized into three main Law and Order DCP zones, further subdivided into specific ACP divisions. The first is the Maheshwaram DCP Zone, which includes the Maheshwaram Division, comprising the Maheshwaram, Kandukur, and Abdullapurmet police stations. Also under this zone is the Ibrahimpatnam Division, which covers the Ibrahimpatnam, Manchal, Yacharam Rural, and Meerakhanpet (formerly Green Pharma City) police stations. The third division in this zone is the Amanagal Division, which encompasses the Amanagal, Talakondapally, Kadthal, and Madgul police stations.

The second is the Chevella DCP Zone, which consists of the Chevella and Moinabad divisions. The Chevella Division includes the Chevella, Shankarpally, and Shabad police stations, while the Moinabad Division covers the Moinabad, Aziz Nagar, and Mokila police stations.

The third is the Shadnagar DCP Zone, which comprises the Shadnagar and Kothur divisions. The Shadnagar division comprises the Shadnagar, Kondurg, and Chaudariguda police stations, while the Kothur division includes the Kothur, Nandigama, Kesampet, and Peddapur (formerly Shamshabad Rural) police stations.

### Specialized Units

Additionally, the region is strengthened by dedicated women's police stations in Chevella, Maheshwaram, and Shadnagar—established for women's safety—along with a cybercrime prevention unit, traffic departments, and Special Operating Teams (SOTs) focused on crime control.

### Security Requirements for Mega-Projects

The 'Future City' is not merely seeing an increase in residential developments; it is set to host a mega-industrial ecosystem built to international standards. Large-scale projects—such as the AI City (Artificial Intelligence City), Green Pharma City, and Young India Skills University—will introduce entirely new security challenges. Experts suggest that addressing these needs will require 'next-generation policing,' which goes beyond traditional law enforcement methods. In the upcoming AI City, hundreds of international technology firms are expected to establish global data centers and research laboratories. For the police force, the primary challenge here will shift from physical security to preventing data theft, protecting intellectual property (IP), and thwarting highly sophisticated cyberattacks. Consequently, the cybercrime division is being given top priority in the policing strategy for the Future City. Furthermore, the police intend to leverage the very technology present within the AI City to control and prevent crime, much like in other major global metropolises. Law and order must be monitored through a combination of CCTV networks, facial recognition technology, and AI-driven predictive policing (a system that provides alerts before a crime occurs). In areas with a strong presence of the pharmaceutical sector and large-scale manufacturing industries, issues such as labor union disputes, local land conflicts, or internal security vulnerabilities can impact investments. Furthermore, with the rise of 'pub culture' and an increase in the movement of international travelers, heightened vigilance against narcotics is also essential. "Just as Cyberabad serves the IT sector in Hyderabad, the 'Future City' Commissionerate is set to become the hub for the future of Artificial Intelligence (AI) and the next industrial revolution. By establishing a robust security framework in Chevella, Maheshwaram, and Shadnagar—even before the industries are fully set up—the Telangana government is demonstrating its commitment to law and order on an international stage. To ensure the security of the 'AI City' and pharma hubs, specialized units equipped with advanced technical expertise are being deployed alongside conventional police forces. In the days to come, this will serve as a major, landmark assurance for investors."

### 'Future City' to Host Global Summit

"The stage is being set to take Telangana to the next level of progress. The 'Bharat Future City'—currently taking shape—will host the 'Invest Telangana Global Summit 2026,' scheduled for this coming December. Building on the success of the previous summit (which secured investment commitments worth Rs 5.75 lakh crore), the government is making comprehensive preparations to attract global investors with even greater vigor. Moving beyond a focus solely on the IT sector, this summit will highlight 14 key industries, including aerospace, semiconductors, and pharmaceuticals. Notably, Tata (TCS) is already establishing the country's largest AI data center here with an investment of Rs 70,000 crore, while Amazon is building a data center with an investment of Rs 1 lakh crore. Against this backdrop, the Global Summit in December is set to be a game-changer for Telangana's economy.

'Bharat Future City' is poised to serve as the primary venue for the 'Invest Telangana Global Summit 2026'—an event the Telangana government views as a highly prestigious initiative. This international summit, scheduled to take place over three days—December 7, 8, and 9—is more than just an event; it is a strategic move designed to position Telangana at the forefront of the global industrial landscape. While previous international summits were held in enclosed venues like HITEX or the HICC Convention Center in Hyderabad, the government has chosen a different setting this time: 'Bharat Future City,' a 30,000-acre greenfield, net-zero smart city currently under development. The government's core strategy is to allow international investors to witness firsthand the scale and nature of the project on the ground. Notably, the buildings for the 'Young India Skills University' will be ready by the time the summit begins. During this global summit, Chief Minister Revanth Reddy will officially unveil the comprehensive master plan for 'Future City,' designed by Surbana Jurong—a prominent consultancy owned by the Government of Singapore. This is a highly significant development for the real estate and industrial sectors, as the master plan will define the geographical boundaries for the proposed AI City, Health City, and Sports & Education City. To ensure the success of the summit, extensive roadshows are being conducted both within India and abroad, under the leadership of Duddilla Sridhar Babu, Minister for IT and Industries. Following successful roadshows in Bengaluru and Chennai, Chief Minister Revanth Reddy will personally host a curtain-raiser event in Delhi on October 29, where he inte nds to invite CEOs from global corpo rate giants such as Amazon, Google, Microsoft, Meta, Tesla, and Pfizer. The Telangana government has categorized the state into three economic zones: CURE, PURE, and RARE. The 'Future City' project falls under the PURE (Peri-Urban Region Economy) zone, located beyond the Outer Ring Road (ORR). The substantial investments expected through this summit are set to generate significant employment opportunities for the youth in the outskirts of Greater Hyderabad, while also transforming the landscape of the regions along the Regional Ring Road (RRR).

### A Synthesis of Education and Governance

"The 'Fourth City' project embodies a long-term vision: to transform Hyderabad into a hub for intellectual capital and skill development, rather than merely filling it with IT office buildings. The educational institutions highlighted during Chief Minister Revanth Reddy's visit today serve as prime examples of this vision. It is a highly positive development that both the 'Young India Skills University'—a tool designed to combat unemployment—and the 'National Institute of Urban Management (NIUM)'—which will provide a roadmap for the future growth of metropolitan cities—are being established within the same corridor. By aligning education with industrial requirements and governance expertise with urban development, the Telangana government is taking steps that could well serve as a national model for the future." There is a significant distinction between conventional universities and the educational institutions being established in this 'Future City.' The 'Young India Skills University' has specifically designed its courses to produce a workforce equipped with the precise skills required by the industries emerging in the area—such as those in the AI City, aerospace, and green pharma sectors. Operated in partnership with global corporate entities like Tata and Mahindra, this university focuses not merely on awarding degrees, but on securing employment for its students. Urbanization is accelerating rapidly across India; effectively managing mega-cities like Hyderabad—as well as the "future cities" of tomorrow—requires modern urban planners and managers. The upcoming NIUM (National Institute of Urban Management) campus in Yacharam will offer research and training in areas such as international-standard urban governance, town planning, sustainable development, and smart governance. Students will have the unique opportunity to observe the green, smart planning of the adjacent "future city" in real-time as part of their studies. By bringing together industrial hubs, a supporting police commissionerate, a skills university for youth, and the NIUM campus—which will help shape the future of cities—into a single geographical area, the government is building a robust "institutional ecosystem." This ecosystem is set to drive the local economy and employment landscape for the next 20 to 30 years.

Today's developments have unveiled a clear roadmap for the strategic measures the government is undertaking to transform the industrial, social, and administrative landscape of Telangana state. A comprehensive examination of the three key aspects discussed above—law and order, international investment, and educational and administrative infrastructure—reveals how deeply interconnected they are. Current developments clearly signal that just as 'Cyberabad' became synonymous with Hyderabad, 'Bharat Future City' is poised to emerge as a landmark for the global market of tomorrow. Establishing a new police commissionerate in Ibrahimpatnam to instill confidence among investors, attracting global corporate giants through international summits, and preparing human capital via initiatives like the Skills University and NIUM (National Institute of Urban Management)—these are all strategic, interlinked steps. In the past, governance was often limited to the mere provision of basic infrastructure; however, the current model of decentralization and economic growth in the city's outskirts integrates education, security, and employment. By the time the upcoming global summit takes place, this 'Fourth City' will have taken on a much more defined shape. If these international-scale plans are implemented in a timely manner, it is certain that Telangana will remain at the forefront of India's urbanization and industrial growth for the next two decades.




# బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతోంది..

## రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం!



- ములుగులో ఏఐసీసీ అబ్జర్వర్ కేబీఆర్ నాయుడు ధీమా..
- డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన మీడియా సమావేశం..
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు...

ములుగు జిల్లా, నేటిధాత్రి:
రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఏఐసీసీ అబ్జర్వర్ కేబీఆర్ నాయుడు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు సంరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ భారత ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ కేబీఆర్ నాయుడు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, టీపీసీసీ కోఆర్డినేటర్ అరికెల నర్సారెడ్డి హాజరయ్యారు.

### బీజేపీపై ఓటు చోరీ ఆరోపణలు

ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ కేబీఆర్ నాయుడు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రజల ఓటుతో ఏర్పడే ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ అంకితభావంతో పనిచేస్తోందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం మరింత ఉధృతమవుతుందని కేబీఆర్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ భారత ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

అనంతరం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఏఐసీసీ అబ్జర్వర్ కేబీఆర్ నాయుడు, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ రెడ్డి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులను నేరుగా కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలను వివరించాలని, అభ్యర్థి విజయానికి సమష్టిగా పనిచేయాలని సూచించారు. డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, ఎన్నికల కార్యాచరణ, పట్టభద్రుల ఓటర్లను చైతన్యపరచడం వంటి అంశాలపై చర్చించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగి పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీ సాధించేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

### ఓటు బచావో – దేశ్ బచావో' నినాదంతో ర్యాలీ

మీడియా సమావేశం, పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 'ఓటు బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ములుగు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# గవర్నర్ కోటాలో రామకృష్ణకు ఎమ్మెల్సీ ఇవ్వాలి



## 60కి పైగా కుల, ప్రజా సంఘాల ఏకగ్రీవ తీర్మానం



**హనుమకొండ, నేటిధాత్రి:**
డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని 60కి పైగా కుల, ప్రజా సంఘాల ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానించారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.
ఈ సందర్భంగా పలువురు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్నో ఏళ్లుగా వైద్య సేవలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజారోగ్యం, పేదల సంక్షేమం, సామాజిక సేవ, సహకార రంగాల్లో ఆయన చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్సీగా **అవకాశం కల్పించాలని కోరారు.**
భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం సామాజిక సేవా రంగంలో ఆయనకున్న అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రామకృష్ణ కుటుంబం గతం నుంచి, ఆయన విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి ఎమ్మెల్సీ పదవి కల్పించే అంశాన్ని ముఖ్యమంత్రి సానుకూలంగా పరిశీలించాలని కోరారు.

### ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో మద్దతు కొనసాగిస్తామని సంఘాల నాయకులు యాదగిరి గౌడ్, చాపర్తి కుమార్, కేడల ప్రసాద్, సునీల్ మాదిగ, మాదాసి సురేష్, కొమ్ముల బాబు తెలిపారు. సమావేశం అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలకు ఈ మేరకు వినతిపత్రాలు సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సమావేశంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి గౌడ్, ఉద్యమకారుల సంఘం నాయకుడు రజినీకాంత్ రజక, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాస్టర్లు ఐసాక్, జోసెఫ్, బీసీ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్, న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ పటేల్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ మాదిగ, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్, కాకతీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ దాస్‌తోపాటు వివిధ కుల, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై సిసిఎస్ పోలీసుల దాడి ఏడుగురు అరెస్ట్

గణపురం నేటిధాత్రి:
గణపురం మండలం చెల్పూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై సి సి ఎస్ పోలీసుల దాడి -- ఏడుగురు పట్టివేత, నగదు మొబైల్ ఫోన్లు స్వాధీనం భూపాలపల్లి జిల్లా ఘణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెల్పూర్ గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం సి సి ఎస్ సిఐ రమేష్ గారి ఆధ్వర్యంలోని సిసిఎస్ పోలీసు బృందం పేకాట స్థావరంపై దాడి నిర్వహించింది. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి ?7,690 నగదు, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.



అదుపులోకి తీసుకున్న ఏడుగురిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఘణపురం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ భోగరాల అశోక్ కు అప్పగించారు. ఈ వ్యవహారంలో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు గుర్తించారు.

# ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

## 'ఖేత్ బచావో అభియాన్'లో వ్యవసాయ అధికారుల సూచనలు

కేసముద్రం, నేటిధాత్రి:
ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో రైతులు యాసంగి 2026 సీజన్‌లో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ అధికారులు సూచించారు. సాగుభూమి సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ, పంట అవశేషాల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు కల్వల గ్రామంలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచి వేల్పుల సుజాత రామచంద్రు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. మహబూబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని, అధిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి నేల సారాన్ని పెంచుకోవాలని తెలిపారు. సాగు ఖర్చులు తగ్గించుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు.

### పంట అవశేషాలను కాల్చొద్దు

పంట కోతల అనంతరం మిగిలే అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని ప్రయోజనకర సూక్ష్మజీవులు నశించడంతోపాటు భూసారం తగ్గుతుందని, వాయు కాలుష్యం పెరుగుతుందని అధికారులు వివరించారు. వాటిని సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించాలని సూచించారు. అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు,



ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. పంటల మార్పిడితో సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చన్నారు.
నానో యూరియా వినియోగం, శాస్త్రీయ ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, నీటి పొదుపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ, నీటిపారుదల, ఉద్యాన, పశుసంవర్ధక, విద్యుత్ శాఖల అధికారుల సూచనలతో సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. అనంతరం రైతులకు సబ్సిడీపై పెసర విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూసపల్లి సర్పంచి ఉప్పలయ్య, కల్వల ఉపసర్పంచి పెద్దగోని రవి, ఆత్మ సభ్యుడు కళ్లెం శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి బానోతు వెంకన్న, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రజాప్రతినిధులు, సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

## ఐవీఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెటరన్ డాక్టర్ జి మధుసూధన రావు



కోదాడ, నేటిధాత్రి:
ఇండియన్ వెటరన్స్ ఆర్గనైజేషన్ జాతీయ కార్యవర్గం సూర్యాపేట జిల్లాకు జాతీయ ఐకానిక్ జిల్లా–2026" తెలంగాణకు " ఐవీఓ ఉత్తమ రాష్ట్రం–2026అవార్డులు ప్రకటించింది. ఈ ప్రశంసా పత్రాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ చేతుల మీదుగా సూర్యాపేట జిల్లా కోదాడ వాసి ఐవీఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెటరన్ డాక్టర్ జి మధుసూధన రావు మంగళవారం అందుకున్నారు. 25 ఏళ్ల తర్వాత అమర జవాన్ గోపయ్యకి న్యాయం, 100 అడుగుల జాతీయ జెండా, 9 కిలోమీటర్ల ఐవీఓ రోడ్డు, 24 గంటల కాల్ సెంటర్ – ప్రభుత్వ నిధులు లేకుండా సాధించిన ఘనతకు ఈ గౌరవం దక్కిందని ఐవీఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెటరన్ డాక్టర్ జి మధుసూధన రావు తెలిపారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999